జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 199 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డు..

**'ఆర్యదాన్ ముహమ్మద్' పురస్కారానికి ఎంపిక**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కనుంది. కేరళకు చెందిన దివంగత సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఏర్పాటు చేసిన ఆర్యదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్

మిగతా 2లో..

## అక్టోబరు 2న యూపీఐ చెల్లింపులు బంద్

**ఎండీఆర్ ఛార్జీలకు వ్యతిరేకంగా వ్యాపారుల నిరసన 'నో యూపీఐ డే' పాటించాలని సంఘాల పిలుపు**

దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలకమైన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిపే కొన్ని లావాదేవీలపై ఛార్జీలు విధించాలన్న

మిగతా 2లో..

గణేశ్ నిమజ్జనానికి భారీ భద్రతా

హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

నగరంలో 20 వేల పోలీసుల గస్తీ

జిల్లాల్లో 8,400 మంది సిబ్బంది

100 హైరైజ్ కెమెరాలతో నిఘా

సీపీ సజ్జనార్ హెచ్చరికలు జారీ

ప్రభుత్వం ఈనెల 25న సెలవు

జంట నగరాల్లో సెలవు ప్రకటన

## నేడు గంగమ్మ ఒడికి

# గణపయ్య

**గణేశ్ చతుర్థి సెప్టెంబర్ 14 నుంచి ఖైరతాబాద్ గణేశుడి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఏటా లక్షలాది మంది గణపయ్యను దర్శించుకుంటారు. ఈ ఏడాది కూడా గతంలో మాదిరిగానే 20 లక్షలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా మొదటి నుంచే ప్రభుత్వం, కమిటీ సమన్వయంతో అన్ని రకాలు భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కూడా 150 జంటలతో శివపార్వతులు కళ్యాణ మహోత్సవం, 408 జంటలతో మహా హోమం, మహా హారతులు సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండువగా ఉత్సవాలు జరిగాయి. శుక్రవారం మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరనున్నాడు.**





హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం, శోభాయాత్రకు పోలీసు శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేసింది. ఈనెల 25వ తేదీన నగరంలో వేలాది గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సీపీ సజ్జనార్.. పలు కీలక వివరాలను వెల్లడించారు. ప్రజలు, గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. గణేశ్ నిమజ్జన వేడుకల సందర్భంగా హైదరాబాద్ నగరంలో దాదాపు 20 వేల మంది పోలీసులను బందోబస్తు విధుల్లో మోహరించనున్నట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. ఇతర జిల్లాల నుంచి మరో 8,400 మంది పోలీసులను విధులకు వినియోగించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ విగ్రహాల శోభాయాత్రకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈసారి గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పర్యవేక్షణలో ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర, నిమజ్జన ప్రాంతాలను పర్యవేక్షించేందుకు 24 డ్రోన్లు అందుబాటులో ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పారు. నగరంలోని దాదాపు 10 వేల సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసినట్లు వెల్లడించారు. హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో ప్రత్యేకంగా 100 హైరైజ్ కెమెరాలతో నిఘా కొనసాగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా, జలమండలి, అగ్నిమాపక, విద్యుత్ వంటి డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో

మిగతా 2లో..

## అభిశంసనకు సిద్ధమైన

# విపక్షాలు



**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విమర్శలు**

**పార్లమెంటులో తీర్మానానికి సన్నాహాలు**

**సీఈసీపై తృణమూల్ ఎంపీ ఫిర్యాదు**

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఈ క్రమంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమయ్యాయి. ఎన్నికల సంఘంలోనే విభేదాలు ఉన్నట్లు జాతీయ మీడియాల్లో వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో ఆయనను తొలగించాలని కోరుతున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ ఉభయ సభల్లో తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఈ అభిశంసన తీర్మానం నోటీసులకు సంబంధించి ముసాయిదా రూపొందించే పనిలో ఉన్నారని, న్యాయ నిపుణుల పరిశీలన తీసుకొని ఒకటి రెండు వారాల్లోగా లోక్‌సభ, రాజ్యసభల్లో నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు

మిగతా 2లో..

## మోదీ, అమిత్ షా, సీఈసీ దేశ ద్రోహులు

- ప్రజాస్వామ్యం ధ్వంసం అవుతుంది
- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- ప్రెస్‌మీట్ లో రాహుల్‌గాంధీ విమర్శలు
- దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపు
- సిఈసి జ్ఞానేష్ తప్పుకోవాల్సిందే..
- 48 గంటల్లో రాజీనామా చేసి వెళ్లిపో
- లేదంటే 'జంతర్ మంతర్ 2.0' చేస్తాం
- డిమాండ్ చేసిన కాక్రోచ్ జనతా పార్టీ

**ఆ మినహాయింపు ఉంటే ఈసి కాల్చిచంపేవాడిని**

**బిహార్ నేత వివాదాస్పద ముకేశ్ వ్యాఖ్యలు**

దేశంలో ఓటు హక్కును, ఎన్నికల ప్రక్రియను నాశనం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 'దేశద్రోహులు' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశానికి వారు చేసిన ద్రోహానికి మోదీ, అమిత్ షాపై విచారణ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. సీఈసీ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో 2024 తర్వాత జరిగిన సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలన్నీ

మిగతా 2లో..

## దానంకు సుప్రీంలో

# ఎదురుదెబ్బ

పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం

హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోమని వెల్లడి

ఖాయమైన ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక!?

ఉప ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీచేస్తా..

ఏ పార్టీయో తర్వాత చెప్తా: దానం నాగేందర్



ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. దానం నాగేందర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దానం నాగేందర్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించిన నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి మళ్లీ ఎన్నికలు జరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున

మిగతా 12లో..

### రాహుల్, రేవంత్‌లకు ఇది "సుప్రీం చెంపపెట్టు"

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ**

సుప్రీం తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఇది లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిలిన "సుప్రీం చెంపపెట్టు" అని అభివర్ణించారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ, అనర్హత వేటు నుంచి

మిగతా 12లో..


## 22ఏ పరిధిలో ఉన్నా రిజిస్ట్రేషన్‌కు

# అనుమతి

22ఏపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన


జీహెచ్ఎంసీ, డీటీసీపీ, హెచ్ఎండీఏ అనుమతి

కొత్త ఆదేశాలు తక్షణమే అమల్లోకి..



22ఏపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉంటే 22ఏ పరిధిలో ఉన్నా రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వనుంది. ఈ మేరకు గురువారం ఆదేశాలు జారీ చేయగా.. ఇవి తక్షణమే అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది. దీంతో 22ఏపై గత కొంతకాలంగా జరుగుతున్న వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లయింది. తెలంగాణ ప్రభుత్వం 22ఏ భూములకు సంబంధించి తాజాగా కొత్త కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన

మిగతా 2లో..



## ట్రంప్-జిన్‌పింగ్ భేటీకి ముందే

# కీలక డీల్..

- అమెరికా-చైనా వాణిజ్య సంధి పొడిగింపు!
- జిన్‌పింగ్‌కు ట్రంప్ అరుదైన స్వాగతం..!
- నిబంధనలు పక్కనపెట్టిన ట్రంప్..

అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య సంధిని మరో రెండు నెలలు పొడిగించేందుకు అంగీకారం కుదిరింది. దీంతో గతంలో కుదిరిన ఒప్పందం జనవరి 10 వరకు కొనసాగనుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీకి ముందే ఈ నిర్ణయం వెలువడింది. అమెరికాకు చైనా అరుదైన

మిగతా 2లో..

## కేసీఆర్, కేటీఆర్, హరీష్ ల్యాండ్ డీల్స్‌పై కమిటీ

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

ఉన్నత స్థాయి విచారణ కమిటీ ఏర్పాటు!

మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు , మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డితో పాటు మాజీ మంత్రి కేటీఆర్ సన్నిహితులకు అనుసంధానమై ఉన్న గ్రామాల పరిధిలోని భూముల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో తీవ్ర అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో, వాస్తవాలను తేల్చేందుకు ప్రత్యేక నిపుణుల బృందాన్ని రంగంలోకి దించింది. ఈ ఉన్నత స్థాయి కమిటీకి సాంకేతిక, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ ఎ. శ్రీదేవసేన చైర్‌పర్సన్‌గా వ్యవహరించనుండగా, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు

మిగతా 12లో..



## మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డికి రూ.200 కోట్ల అక్రమాస్తులు..

**8 మంది బినామీ ఇళ్లలో ముమ్మర సోదాలు**

మాజీ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం రేపుతోంది. ఇప్పటికే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న భీమ్‌రెడ్డి కేసులో.. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తును మరింత ముమ్మరం చేసింది. భీమ్‌రెడ్డికి సంబంధించినవిగా అనుమానిస్తున్న బినామీ ఆస్తులపై ఏసీబీ అధికారులు గురువారం ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని పుప్పాలగూడ సహా మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఏసీబీ డీఎస్పీ జి. శ్రీధర్ నేతృత్వంలో ఈ సోదాలు జరిగాయి. భీమ్‌రెడ్డి కేసు దర్యాప్తులో భాగంగా ఆయనకు సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న బినామీలను ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. వీరి ఇళ్లు, ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై అధికారులు దృష్టి సారించారు. పుప్పాలగూడలోని కోమటి వెంకటేశ్ నివాసంలోనూ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. బినామీల పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, బ్యాంకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## భారత్‌కు శాశ్వత సభ్యత్వం!

గత దశాబ్ద కాలానికి పైగా భారత దేశం అన్ని రంగాల్లోనూ దోసుకెల్తూ ప్రపంచ దేశాలనుండి ప్రశంసలు అందుకుంటుంది. కేవలం ఒక్క రంగం పైనే కాకుండా మారుతున్న కాలం ప్రకారం టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ భారత్ అభివృద్ధిపథంలో దోసుకేల్తూంది. అందుకే నేడు ఐరాస భద్రతమండలిలో శాశ్వత సభ్యత్వం సాధించేందుకు చాలాల దేశాలు మద్దతు పలుకుతున్నాయి. తాజాగా అమెరికా న్యూయార్క్ లో ఐక్యరాజ్యసమితి 81వ సర్వసభ్య సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా 'పార్ట్‌నర్స్ ఫర్ మల్టీలేటరలిజం అంశంపై ప్రత్యేక సెమినార్ ఏజరిగింది. దీనికి భారత్ కో స్పాన్సర్ గా వ్యవహరిస్తోంది. ఈ సదస్సులో విదేశాంగ శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ చీఫ్ ఆంటోనియో కోస్టా సహా వివిధ దేశాల ప్రతినిధులు ప్రారంభోపన్యాసం ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి భద్రతమండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కల్పించాలనే ప్రతిపాదన ఈ సర్వసభ్య సమావేశంలోనే చర్చకు వచ్చింది. ఈ ప్రతిపాదనలకు నాలుగు యూరప్ దేశాలు మద్దతు ప్రకటించాయి కూడా. ఈ విషయంలో హంగేరీ, పోలాండ్, స్లోవేకియా, చెక్ రిపబ్లిక్ ముందుకొచ్చాయి. గ్లోబల్ సౌత్‌లో భాగంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఎదుగుతున్న అగ్రరాజ్యం భారత్ కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలనే తీర్మానంతో తాము ఏకీభవిస్తున్నామని స్లోవాక్ విదేశాంగ మంత్రి జురాజ్ బ్లానార్ అన్నారు. భద్రతా మండలి ఏర్పాటు చేసిన 1945 నాటి ప్రపంచ రాజకీయ స్థితిగతులు, నేటి పరిస్థితులకు చాలాతేడా ఉంది. ఐరాస ఆవిర్భవించినప్పుడు ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని చాలా దేశాలు విదేశీ వలస పాలన కింద ఉన్నాయి. కాలక్రమేణా ప్రపంచంలో అతి పెద్ద జనాభాతో పాటు దౌత్యపరంగా ఎదిగి, ఐరాస శాంతి పరిరక్షణ దళాల్లో అపారమైన సేవలందించిన భారత్ లాంటి దేశాలకు నేటికీ ఐరాసలో తగిన భాగస్వామ్యం దక్కట్లేదు. ఇప్పటివరకు ఎనిమిది సార్లు తాత్కాలిక సభ్య దేశంగా భారత్ కీలక పాత్ర పోషించింది.. భద్రతమండలిలో. ఈ నేపథ్యంలో భారత్‌తో పాటు బ్రెజిల్, జర్మనీ, జపాన్ జీ4 గా ఏర్పడి భద్రతా మండలిలో సమూల మార్పుల కోసం ఒత్తిడి తెస్తోన్నాయి. ప్రస్తుతం మండలిలోని అయిదు శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, చైనాల మధ్య ఈ సంస్కరణలపై ఏకాభిప్రాయం కుదరట్లేదు. ముఖ్యంగా బీజింగ్ తన వ్యూహాత్మక ప్రయోజనాల కోసం భారత్ అభ్యర్థనపై స్పష్టమైన వైఖరి తీసుకోవట్లేదు. వీటో అధికారాల వంటి అనేక అంశాలలో ఆయా దేశాలు ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ అయిదు శాశ్వత సభ్య దేశాలు భద్రతామండలి తీసుకునే కీలక నిర్ణయాలను అడ్డుకోగలవు. ఎన్నికైన సభ్య దేశాలకు ఆ అధికారం లేదు. వీటో అధికారం తొలగించాల్సిన అవసరం ఉందంటూ ఇదివరకు ఆఫ్రికన్ యూనియన్ వాదించింది గానీ అది వాస్తవ రూపాన్ని దాల్చట్లేదు. భద్రతమండలిలో నూతనంగా శాశ్వత సభ్యత్వం పొందే దేశాలకు కూడా అవే అధికారాలు దక్కాలనేది ఆఫ్రికన్ యూనియన్ వాదన. భారత్ కూడా అదే వైఖరిని ప్రదర్శిస్తోంది. కాగా.. .. ఈ సెమినార్ లో జైశంకర్ కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తలెత్తుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, దేశాల మధ్య తలెత్తుతోన్న పోటీ.. అంతర్జాతీయ భాగస్వామ్య సహకార వ్యవస్థను దెబ్బతీస్తోన్నాయని అన్నారు. దీన్ని పునరుద్ధరించడానికి బహుముఖ వ్యూహాలను అనుసరించడం, వాటిని ఉమ్మడిగా బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కొన్ని దశాబ్దాలుగా అంతర్జాతీయంగా పునర్వ్యవస్థీకరణ జరుగుతోందని, ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితులు దీని స్వరూపాన్ని పూర్తిగా మార్చివేశాయని వ్యాఖ్యానించారు. భౌగోళిక ఉద్రిక్తతలు పెరుగుతున్న ప్రస్తుత నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం స్వార్థ ప్రయోజనాలకు అతీతంగా మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన తేల్చి చెప్పారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్న ఇంధనం, ఆహారం, ఎరువులు, ఆర్థిక రంగాల్లోని సంక్షోభాలను చురుగ్గా ఎదుర్కోవడానికి కలిసికట్టుగా పనిచేయాలని జైశంకర్ సూచించారు. వీటిని పట్టించుకోకపోతే పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటాయని జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా చోటు చేసుకుంటోన్న సాంకేతిక విప్లవం, మార్పులకు అనుగుణంగా అవసరమైన భద్రతా చట్రాలు, సంరక్షణ నియంత్రణలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఏ ఒక్క దేశమో ఏకఛత్రాధిపత్యం వహించకుండా నిరోధించడానికి ప్రపంచం ఏకతాటిపైకి రావాలని, ఒకే విధమైన ఆలోచనలు, ఆశయాలు కలిగిన కలిగి ఉండాలని వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఈసారి సమావేశాల్లోనే భారత దేశానికి శాశ్వత సభ్యత్వం లభించాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### ట్రంప్-జిన్‌పింగ్ భేటీకి ముందే

## కీలక డీల్..

మొదటిపేజీ తరువాయి..

ఖనిజాల సరఫరాను కొనసాగించనుంది. బదులుగా చైనాపై అగ్రరాజ్యం కొన్ని సుంకాలు, వాణిజ్య ఆంక్షలను తాత్కాలికంగా నిలిపివేయనుంది. ఇరు దేశాలు ఆర్థిక అంశాలపై మరింత చర్చించేందుకు ఈ పొడిగింపు ఉపయోగపడుతుందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ తెలిపారు. ఈ పరిణామం భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లకు సానుకూలంగా మారే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అయితే దీనితో వాణిజ్య వివాదాలన్నీ పరిష్కారమైనట్లు కాదని నిపుణులు చెబుతున్నారు. అధునాతన సాంకేతికత, పెట్టుబడులు, కృత్రిమ మేధ, భద్రత వంటి అంశాలు ఇంకా చర్చల్లో ఉన్నాయి. జాతీయ భద్రతకు ముప్పు కలిగించే ఏఐ ఘటనలపై పరస్పరం సమాచారం ఇచ్చుకునే విధానంపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. ఇరాన్, తైవాన్ అంశాలు కూడా ట్రంప్-జిన్‌పింగ్ చర్చల్లో కీలకంగా మారనున్నాయి. ఇరాన్‌తో చైనా సంబంధాలు, తైవాన్‌పై అమెరికా వైఖరిని జిన్‌పింగ్ ప్రశ్నించే అవకాశం ఉంది. అయితే తాజా వాణిజ్య సంధి పొడిగింపుతో ఈ సమస్యలకు పరిష్కారం లభించలేదు. జిన్‌పింగ్ పర్యటన శుక్రవారం వరకు కొనసాగనుంది. గురువారం వైట్‌హౌస్‌లో అధికారిక స్వాగత కార్యక్రమంతో పాటు విందు జరగనుంది. ఇరు దేశాల మధ్య మరిన్ని ఒప్పందాలు కుదురుతాయా? అన్నది ప్రధాన చర్చగా మారింది.

సాధారణంగా అమెరికా అధ్యక్షులు విదేశీ నేతలకు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లరు. అయితే, సంప్రదాయ ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి మరీ ట్రంప్ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి జిన్‌పింగ్‌ను ఆహ్వానించడం ప్రపంచవ్యాప్తంగా దౌత్య వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మేరీల్యాండ్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్ సైనిక విమానాశ్రయంలో ఎయిర్ చైనా విమానం ల్యాండ్ అవ్వగానే, ట్రంప్ తన సతీమణి మెలానియా ట్రంప్‌తో కలిసి రన్‌వే వద్దకు చేరుకుని జిన్‌పింగ్, ఆయన సతీమణి పెంగ్ లియువాన్‌లకు ఘన స్వాగతం పలికారు. అమెరికా చరిత్రలో పోప్ పర్యటనలను మినహాయిస్తే.. గతంలో 1959లో సోవియట్ నేత నికితా క్రుష్చెవ్‌కు ఐసన్‌హోవర్, 1962లో బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ మాక్‌మిలన్‌కు జాన్ ఎఫ్ కెన్నెడీ ఇలా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. ఆ తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు ఒక విదేశీ దేశాధినేత కోసం అమెరికా అధ్యక్షుడు విమానాశ్రయానికి వెళ్లడం విశేషం. ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనాల మధ్య ప్రస్తుతం వాణిజ్యం, సాంకేతికత, భద్రత తదితర అంశాల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాల నేతల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. నవంబర్ 10వ తేదీతో ఇరుదేశాల మధ్య ఉన్న తాత్కాలిక వాణిజ్య ఒప్పందం గడువు ముగియనుండటంతో, దానిని పొడిగించడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. వీరిద్దరి చర్చల్లో టారిఫ్‌లు, రేర్ ఎర్త్ ఖనిజాలు, కృత్రిమ మేధ (ఏఐ) వంటి అంశాలు ప్రధాన్యత సంతరించుకోనున్నాయి. అధునాతన సాంకేతికతల ఎగుమతులపై అమెరికా విధించిన ఆంక్షలపై చైనా ఆందోళన వ్యక్తం చేస్తుండగా, రేర్ ఎర్త్ ఖనిజాల సరఫరాపై అమెరికా ఒత్తిడి తెస్తోంది. వీటితో పాటు తైవాన్ సమస్య, ఇరాన్‌తో చైనా సంబంధాలు వంటి అత్యంత సున్నితమైన అంతర్జాతీయ భద్రతా అంశాలు కూడా చర్చకు రానున్నాయి. మూడు రోజుల పర్యటనలో భాగంగా షీ జిన్‌పింగ్‌కు అమెరికా అధికారిక స్వాగత సత్కారాలు, వైట్‌హౌస్‌లో స్టేట్ డిన్నర్ ఏర్పాటు చేసింది. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన, రాజ్యాంగం భద్రపరిచిన 'నేషనల్ ఆర్కైవ్స్'ను జిన్‌పింగ్ సందర్శించనున్నారు. స్టేట్ డిన్నర్‌కు ఇరు దేశాల వ్యాపార, టెక్నాలజీ దిగ్గజాలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. భేటీకి ఘనంగా ఏర్పాట్లు జరిగినప్పటికీ, ఇరు దేశాల మధ్య పలు అంశాల్లో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి.

### 22ఏ పరిధిలో ఉన్నా రిజిస్ట్రేషన్‌కు

## అనుమతి



మొదటిపేజీ తరువాయి..

ఈ కొత్త కమిటీకి చైర్‌పర్సన్‌గా ఉండనుండగా.. రాజీవ్‌గాంధీ హనుమంతు, సందీప్‌కుమార్ ఝా, ఆయా జిల్లాల కలెక్టర్లను సభ్యులుగా నియమించింది. ఇటీవల 22ఏకు సంబంధించి ప్రభుత్వం అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య దీనిపై వాదోపవాదనలు జరిగాయి. ప్రతిపక్షాలు 22ఏపై అనేక ఆరోపణలు చేస్తున్నాయి. ఈ క్రమంలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై విచారణ చేసేందుకే కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం చెబుతోంది. అయితే ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో 22ఏ భూముల నిషేధిత జాబితాకు సంబంధించి జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్సీ) కీలక ఆదేశాలను జారీ చేసింది. ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూములను 22ఏ జాబితాలో చేర్చడంపై స్వతంత్ర విచారణ జరపాలని ఎన్‌హెచ్‌ఆర్సీ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. 22ఏ జాబితా కారణంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అందిన ఫిర్యాదుల మేరకు జాతీయ మానవ హక్కుల సంఘం ఈ విచారణ చేపట్టింది. హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త కారుపోతుల రేవంత.., భూములు నిషేధిత జాబితాలో చేరడం వల్ల ప్రజలు మానసిక, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఈ నెల 14న ఎన్‌హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన అనంతరం.. ఎన్‌హెచ్‌ఆర్సీ 22ఏ జాబితా కారణంగా ప్రజల ఆస్తి హక్కులకు భంగం కలుగుతోందని వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై సమగ్ర నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని స్పష్టంగా ఆదేశించింది. పారదర్శకమైన, నిష్పాక్షికమైన విచారణ ద్వారా వాస్తవాలను వెలికితీయాలని ఎన్‌హెచ్‌ఆర్సీ సూచించింది. కాగా తెలంగాణలో 22ఏ భూముల వ్యవహారం అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ దుమారాన్ని సృష్టిస్తోంది. ఈ అంశంపై బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల మంటలు రేగుతున్నాయి. ప్రభుత్వం ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని చెబుతుంటే, వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం అనుమతులు ఉంటే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇస్తామని ప్రకటించింది.

### అభిశంసనకు సిద్ధమైన

## విపక్షాలు

మొదటిపేజీ తరువాయి..

జరుపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ప్రధానంగా సర్ ప్రక్రియ చుట్టూ తలెత్తిన వివాదాలే ఈ పరిణామానికి కారణంగా నిలిచాయి. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలు, ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, పునరుద్ధరణ వంటి అంశాలపై ఎన్నికల కమిషన్‌లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయని ఇటీవల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రిపోర్ట్ ప్రకారం- ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల వ్యవధిలోనే ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. ఇంకా కొన్ని సౌకర్యాలకు సంబంధించిన యాక్సెస్ కోసం గోవా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, దిల్లీలోని ఎన్నికల సంఘం అధికారులను 7 రోజుల్లో 8 సార్లు సంప్రదించినప్పటికీ స్పందన రాలేదని మరో నివేదికలో తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా గురువారం దిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో సీఈఓ జ్ఞానేశ్ కుమార్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏకపక్ష నిర్ణయాలు, విధివిధానాల ఉల్లంఘన, ఓటరు జాబితాల్లో మార్పులకు సంబంధించి అవకతవకలకు పాల్పడ్డారంటూ ఆమె ఆరోపణలు చేశారు. సీఈసీ అండ్ ఈసీ యాక్ట్ 2023 సెక్షన్ 16 కింద, ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లు కలిసి తీసుకునే ఉమ్మడి నిర్ణయాలకే చట్టపరమైన రక్షణ (ఇమ్యూనిటీ) వర్తిస్తుందని, ఒంటరిగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్న సీఈసీకి ఈ రక్షణ వర్తించదని ఆమె వాదించారు. కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోద్ తివారీ కూడా ఎన్నికల కమిషన్ తాజా నిర్ణయాలపై తీవ్రంగా విమర్శించారు. సీఈసీపై వస్తున్న ఆరోపణలకు ఎన్నికల కమిషన్ లేదా సీఈసీనే సమాధానం ఇవ్వాల్సి ఉండగా, బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత రణదీప్ సుర్జేవాలా డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని, ఆయనపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ చేయాలని కోరారు. ఈ ఎస్ఐఆర్ కారణంగా 19 రాష్ట్రాల్లో ఏకంగా 13 కోట్ల మందిని ఓటరు లిస్ట్ నుంచి తొలగించారని, కర్ణాటకలోనే 1.08 కోట్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. మరో 43 లక్షల మందికి నోటీసులు కూడా ఇచ్చారని మండిపడ్డారు. సీఈసీని తొలగించడానికి ప్రతిపక్షాలు సిద్ధపడటం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ ఇది జరిగింది. ఈ ఏడాదే మార్చిలో ఒకసారి, మళ్లీ ఏప్రిల్‌లో కూడా సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని నోటీసులు సమర్పించాయి. అయితే అప్పుడు సరైనంత సంఖ్యాబలం లేకపోవడం, ఇతర ప్రక్రియల నేపథ్యంలో అవి తిరస్కరణకు గురయ్యాయి. ప్రస్తుతం మరోసారి ఉభయ సభల్లో నోటీసులు ఇచ్చేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఇక అత్యున్నత పదవుల్లో ఉన్న వారిని పదవీకాలం పూర్తికాకముందే తొలగించాలనే ప్రతిపాదనను పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని అభిశంసన తీర్మానం అంటారు. అయితే భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుంచి తొలగించాలంటే అనుసరించాల్సిన ప్రక్రియ కూడా చాలా కఠినంగానే ఉంటుంది. పార్లమెంట్ ఉభయసభల్లోకి వచ్చే అభిశంసన నోటీసును ముందుగా లోక్‌సభ స్పీకర్ లేదా రాజ్యసభ ఛైర్మన్ పరిశీలించి, నోటీసును అంగీకరిస్తే వచ్చిన ఆరోపణలపై విచారణకు ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేస్తారు. విచారణ జరిపి, ఆరోపణల్లో నిజం ఉందని నివేదిక ఇస్తేనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తారు. అక్కడ మళ్లీ మూడింట రెండొంతుల మెజార్టీతో తీర్మానానికి ఆమోదం లభించాలి. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం కూడా లభించాలి.

## మోదీ, అమిత్ షా, సీఈసీ దేశ ద్రోహులు

మొదటిపేజీ తరువాయి..

రిగ్గింగ్ అయ్యాయని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌పై ఇతర కమిషనర్లు చేసిన ఆరోపణలపై రాజకీయంగా పెను దుమారం రేగుతున్న వేళ.... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారని ఆరోపించారు. జ్ఞానేశ్‌కుమార్‌ను ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎంపిక చేశారన్న రాహుల్ రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ ఆయన్ను వారు కాపాడుతున్నారని ఆరోపించారు. 2024 ఎన్నికలకు ముందు సీఈసీపై చట్టప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఓ చట్టం తెచ్చారని రాహుల్ వెల్లడించారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలన్నీ రిగ్గింగ్ అయ్యాయని రాహుల్ ఆరోపించారు. ఈ క్రమంలో ఓటు చోరీ.. చివరకు చట్టం చోరీగా మారుతోందని పేర్కొన్నారు. బీజేపీ 30 నుంచి 50 ఏళ్లపాటు అధికారంలో ఉంటుందని మోదీ, అమిత్ షా చెబుతున్నారని రాజకీయాల్లో ఏ నాయకుడు కూడా ఇలా చెప్పరని వివరించారు. ఓటు చోరీ ద్వారా ఎన్నికైన ఎంపీలు చేసే చట్టాలు అక్రమమని రాహుల్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియనే దొంగిలిస్తున్న మోదీ, అమిత్‌షాపై విచారణ జరగాలన్న ఆయన, ప్రజాస్వామ్యం ధ్వంసం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ నియంత్రణకు అతీతంగా ఉండాలని తాను చేసిన సూచనను మోదీ సర్కార్ బుట్టదాఖలు చేసిందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మోదీ సర్కార్ చేస్తున్న నేరంపై పోరాటం చేస్తామని ప్రకటించారు. దేశంలో అధికార వ్యతిరేకత అనే ఒక ప్రాథమిక శక్తి ఉంటుందని, అది తిరగబడటం మొదలుపెడితే ఎవరినీ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. మరోవైపు జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది కాంగ్రెస్. సెప్టెంబర్ 25న రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయాల వద్ద నిరసన ర్యాలీలు నిర్వహించాలని అన్ని పీసీసీలను ఆదేశించింది. అలాగే, సెప్టెంబర్ 28న అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలు తమ సంబంధిత జిల్లా కలెక్టరేట్ల వద్ద భారీ నిరసన ర్యాలీలను నిర్వహించాలని సూచించింది. జ్ఞానేష్ కుమార్‌ను తక్షణం అరెస్టు, పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీంతో పాటు ఆయన హయాంలో తీసుకున్న నిర్ణయాలు, ఓటర్ల జాబితా మార్పులపై స్వతంత్ర సమీక్ష నిర్వహించాలని కోరింది. మరోవైపు ఓటర్ల హక్కులను కాలరాస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. 48 గంటల్లోగా ఆయన తప్పుకోకపోతే 'జంతర్ మంతర్ 2.0' తరహాలో దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా రిగ్గింగ్ చేశారని, పౌరుల ఓటుహక్కును అన్యాయంగా హరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతోందని భావిస్తున్న ప్రతిపక్ష పార్టీలు ఆ ఎన్నికల్లో పాల్గొనకూడదని ఆయన సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా జరగడం లేదని తెలిసినప్పుడు అందులో విపక్షాలు ఎలా పాల్గొంటాయని ప్రశ్నించారు. దీనిపై కచ్చితంగా ఒక స్పష్టమైన వైఖరి తీసుకోవాలని ప్రతిపక్షాలను దీప్కే కోరారు. భారత ప్రజాస్వామ్యానికి జ్ఞానేష్ కుమార్ అతిపెద్ద ముప్పుగా మారారని, ఎవరు ఓటు వేయాలో కూడా ఈసీనే నిర్ణయిస్తోందని ఆరోపించారు. పౌరుల ఓటు హక్కును రద్దుచేయడానికి జ్ఞానేష్ కుమార్‌కు ఉన్న అధికారమేంటని ప్రశ్నించిన ఆయన సీఈసీపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) చీఫ్, బిహార్ మాజీ మంత్రి ముకేశ్ సహనీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చట్టపరంగా ఒక హత్య చేసేందుకు మినహాయింపు ఉంటే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను కాల్చి చంపేసేవాడినంటూ ఆయన చేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. తాము రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్లం కాబట్టే ఆగుతున్నామని పేర్కొన్నారు. గురువారం పట్నాలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈసీ బీజేపీ కమిషన్‌గా మారిపోయిందని ముకేశ్ సహనీ ఆరోపించారు. మొదట బిహార్‌లో, ఆ తర్వాత బంగాల్‌లో ఓట్లు చోరీకి గరయ్యాయని విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ సహకారంతో, బీజేపీ తాము ఓడిపోయే ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తోందని ఆయన దుయ్యబట్టారు. అయితే, ఎన్నికల పేరుతో ప్రజలతో ఆటలాడటం ఆపాలని ముకేశ్ వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును తమకు అనుకూలంగా మార్చుకోవాలనుకుంటే అసలు ఎన్నికలు నిర్వహించకపోవడమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, 'ముగ్గురు ఎన్నికల కమిషనర్లను ఎందుకు నియమించడం? కేవలం ఒక్క సీఈసీ మాత్రమే సరిపోతుంది కదా' అని సహనీ ప్రశ్నించారు. మరోవైపు, జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల ప్రక్రియను బలహీనపరిచారని, మీడియా నివేదికలు సూచిస్తున్నాయని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ ఆరోపించారు.

## అక్టోబరు 2న యూపీఐ చెల్లింపులు బంద్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ నిర్ణయంపై వ్యాపార వర్గాలు భగ్గుమన్నాయి. ఈ కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అక్టోబర్ 2 (గాంధీ జయంతి) నాడు "నో యూపీఐ డే" పాటించాలని పలు వాణిజ్య, వ్యాపార సంఘాలు పిలుపునిచ్చాయి. ఆ రోజున తమ దుకాణాల్లోని యూపీఐ క్యూఆర్ కోడ్‌లు, స్కానర్లు, సౌండ్ బాక్సులను నల్లటి వస్త్రంతో కప్పివేసి నిరసన తెలపాలని నిర్ణయించాయి. తమకు ఇప్పటికే చాలా తక్కువ లాభాలు వస్తుండగా, ఇప్పుడు యూపీఐపై కొత్త ఛార్జీలు విధించడం వల్ల ఆర్థికంగా మరింత భారం పడుతుందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ ఇండియాను ప్రోత్సహించి, పారదర్శక లావాదేవీలు జరుపుతున్న తమను ప్రోత్సహించాల్సింది పోయి, ఇలా ఛార్జీలతో శిక్షించడం సరికాదని వారు వాదిస్తున్నారు. మహారాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ , ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఫెడరేషన్ వంటి అనేక జాతీయ స్థాయి సంఘాలు ఈ నిరసనకు మద్దతు ప్రకటించాయి. ఈ అంశంపై పెట్రోలియం డీలర్లు, స్టాక్ బ్రోకర్లు కూడా తమకు మినహాయింపులు ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికే పెట్రోలియం మంత్రిత్వ శాఖ డీలర్లతో చర్చలు జరపగా, క్యాపిటల్ మార్కెట్ లావాదేవీలపై విధించిన 0.02 శాతం ఎండీఆర్‌పై బ్రోకర్ల ఆందోళనలను పరిశీలిస్తామని సెబీ హామీ ఇచ్చింది. అక్టోబర్ 15 లోగా ప్రభుత్వం ఈ ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే తమ నిరసనను మరింత ఉధృతం చేస్తామని వ్యాపార సంఘాలు హెచ్చరించాయి.

## రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డు..

మొదటిపేజీ తరువాయి..

అవార్డుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ అవార్డును ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ అందజేస్తోంది. శుక్రవారం (సెప్టెంబర్ 25న) కేరళలోని నిలంబూరులో జరిగే కార్యక్రమంలో రేవంత్ రెడ్డికి ఈ పురస్కారాన్ని ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ప్రదానం చేయనుంది. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఆయన నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ప్రకారం.. తెలంగాణలో ప్రజా సంక్షేమానికి ఉద్దేశించిన కార్యక్రమాలతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కనిపించిన విధానాలను అవార్డు ఎంపిక కమిటీ పరిగణనలోకి తీసుకుంది. ప్రజాస్వామిక విలువల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను కూడా జ్యూరీ ప్రస్తావించింది. ఇవన్నీ ఫౌండేషన్ ప్రకటించిన అవార్డు ఎంపిక కారణాలు అని తెలిపింది. ఆర్యదాన్ ముహమ్మద్-2026 పురస్కారానికి రేవంత్ రెడ్డిని ఎంపిక చేసిన జ్యూరీలో ముగ్గురు ప్రముఖులు ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఏపీ అనిల్ కుమార్.. ప్రముఖ రచయిత, మేధావి కల్పెట్ట నారాయణన్ ఈ జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. జ్యూరీ పరిశీలన అనంతరం రేవంత్ రెడ్డిని 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ వెల్లడించింది. ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం రోజున కేరళలోని నిలంబూరులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇదే వేదికపై సీఎం రేవంత్ రెడ్డికి అవార్డును అందజేయనున్నారు. ఈ పురస్కారం కింద రూ.1 లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేయనున్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కె.సి. వేణుగోపాల్ పాల్గొని ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక ఉపన్యాసం చేయనున్నారు. కేరళ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన కాంగ్రెస్ నాయకుడు ఆర్యదాన్ ముహమ్మద్. నిలంబూర్ నియోజకవర్గం నుంచి ఆయన 8 సార్లు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వివిధ దశల్లో రాష్ట్ర మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. కేరళ శాసనసభ అధికారిక ప్రొఫైల్ ప్రకారం ఆయన కార్మిక సంఘాలు, రాజకీయ, ప్రజా జీవితంతో సుదీర్ఘంగా అనుబంధం కలిగి ఉన్నారు. ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసిన ఫౌండేషన్.. ప్రతి ఏడాది ప్రజా సేవకు సంబంధించిన పురస్కారాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ క్రమంలో 2026 సంవత్సరానికి సంబంధించిన 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రకటించింది.

### నేడు గంగమ్మ ఒడికి

## గణపయ్య

మొదటిపేజీ తరువాయి..

పనిచేస్తాయని వివరించారు. ఈ సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. ముఖ్యంగా ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు ఉంటాయని చెప్పారు. అదే రోజు ప్రైవేట్ బస్సులు, ఇతర ప్రైవేట్ ట్రక్కులను నగరంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. నిమజ్జనం కోసం వచ్చే వాహనాలు, శోభాయాత్ర మార్గాలు, రద్దీ ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ముందుగానే ట్రాఫిక్ ఆంక్షలను గమనించి తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని అధికారులు తెలిపారు. అనంతరం విగ్రహాన్ని నిమజ్జనం కోసం తరలించే ప్రక్రియ ప్రారంభం కానుంది. ఖైరతాబాద్ గణేశ్ శోభాయాత్రను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. నిమజ్జన వేడుకల్లో మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. మహిళలపై వేధింపులను అరికట్టేందుకు మఫ్టీలో షీటీమ్స్ విధుల్లో ఉంటాయని చెప్పారు. చైన్ స్నాచింగ్, ఇతర చోరీలను నిరోధించేందుకు 25 క్రైమ్ విభాగాల బృందాలు ప్రత్యేక నిఘా కొనసాగిస్తాయని వెల్లడించారు. గణేశ్ మండపాలు, నిమజ్జన శోభాయాత్రల్లో అసభ్యకరంగా



డాన్సులు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగించడం వంటి వాటిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని సీపీ సజ్జనార్ తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇప్పటికే కొన్ని మండపాల వద్ద అసభ్యకరమైన పాటలు, డాన్సులపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గణేశ్ వేడుకలకు సంబంధించి పాత వీడియోలను కొత్తవిగా ప్రచారం చేయడం, ఫేక్ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంపై కూడా సీపీ సజ్జనార్ హెచ్చరించారు. మత సామరస్యానికి భంగం కలిగించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సోషల్ మీడియాపై 24 గంటలూ ప్రత్యేక నిఘా ఉంటుందని వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనం, శోభాయాత్రలు పూర్తయ్యేలా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసుల సూచనలు, ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

మరోవైపు హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనోత్సవం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహానిమజ్జన శోభాయాత్రను దృష్టిలో పెట్టుకుని సెప్టెంబర్ 25వ తేదీ (శుక్రవారం)న సాధారణ సెలవు ప్రకటించింది. అయితే ఈ సెలవును రాష్ట్రవ్యాప్తంగా కాకుండా హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాల పరిధిలో మాత్రమే అమలు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 25వ తేదీన హైదరాబాద్‌లో ఖైరతాబాద్ మహా గణపతితోపాటు వేలాది విగ్రహాల నిమజ్జనం, శోభాయాత్రలు జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో సాధారణ సెలవును ఇచ్చారు. ఈ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలకు సెలవు వర్తిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా నగరంలో భారీగా భక్తులు, వాహనాలు తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 25వ తేదీన ప్రకటించిన సెలవుకు బదులుగా మరో రోజును పనిదినంగా ప్రభుత్వం మార్చింది. సాధారణంగా సెలవుగా ఉండే రెండో శనివారాన్ని(నవంబర్ 14వ తేదీ ) పనిదినంగా ప్రకటించింది. ఆ రోజున సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు యథావిధిగా పనిచేయాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అంటే సెప్టెంబర్ 25వ తేదీన సెలవు తీసుకునే ఉద్యోగులు, విద్యార్థులకు నవంబర్ 14వ తేదీన సాధారణ పనిదినంగా ఉంటుంది. ఈ మార్పును సంబంధిత అధికారులు, సిబ్బంది, విద్యార్థులు గమనించాలని ప్రభుత్వం సూచించింది.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతుగా ధర్నాలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి






**నిర్మల్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా భవిష్యత్తు, డిప్లొమా విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు విద్యార్థులకు మద్దతుగా పాల్గొన్నారు. పాలిటెక్నిక్ విద్యను ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థలో కొనసాగించాలని, ఎస్బి టెట్ స్వతంత్రతను కాపాడాలని విద్యార్థులు ధర్నా ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు విద్యార్థుల సమస్యలను విని, వారి డిమాండ్లకు మద్దతు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో స్పష్టతతో పాటు, వారి విద్యా ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "సేవ్ పాలిటెక్నిక్ సేవ్ ఫ్యూచర్" అంటూ విద్యార్థులు నినదిస్తూ తమ గళాన్ని వినిపించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రామనాథ్, దొడ్డికింది ముత్యంరెడ్డి, జమాల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, కౌన్సిలర్లు గంజి రాజు, వొడుసెల అర్జున్, జింక సూరేందర్, ధార్మిక సెల్ కన్వీనర్ కందుల హరీష్, అలాగే బీజేపీ నాయకులు వెంకటేష్, గిల్లి విజయ్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై వ్యాఖ్యలను ఖండించిన దళిత సంఘం నాయకులు




**మంచిర్యాల, 24, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుపై నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురిమిల్ల వేణు, సుధమల్ల అశోక్ తేజ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు దళిత సంఘం నాయకులు తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో గురువారం దళిత సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై సురిమిల్ల వేణు, సుధమల్ల అశోక్ తేజ చేసిన వ్యాఖ్యలు సరికావని అన్నారు. 2020 మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రేమ్ సాగర్ రావు సహకారంతో సురిమిల్ల వేణుకు 2023లో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ పదవి దక్కిందని వారు తెలిపారు. సాధారణ కార్యకర్తగా ఉన్న సమయంలో రాజకీయంగా ప్రోత్సహించి పదవి దక్కేలా సహకరించిన వ్యక్తిపైనే ప్రస్తుతం విమర్శలు చేయడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలను వ్యక్తిగత విమర్శలకు దారితీయకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరచాలని దళిత సంఘం నాయకులు సూచించారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై ఎవరూ అనుచిత వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని వారు కోరారు.

## అంగరంగ వైభవంగా కొనసాగిన గణేశుడి శోభయాత్ర





**జన్నారం, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం రోజున గణేశుడు శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. తొమ్మిది రోజులు ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు.పలు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మహిళలు,యువతి యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.చేరుకున్నాడు.పలు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలంలో మాదంశెట్టి భూమేష్ అండ్ బ్రదర్స్ పాల్గొని రూపాయలు 41 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.ఆ గ గణనాథుడి వద్ద శోభాయాత్ర నిమజ్జనం కోసం వాహనాన్ని అలంకరించిన తీరు , మహిళలు, యువతీ యువకులు చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.శోభాయాత్ర అనంతరం సమీపంలోని చెరువులు,గోదావరిలో గణేషుడిని నిమ్మజ్జనం చేశారు.భారీ వర్షం పడిన,కరెంట్ లేకపోయినా గణేశుడి శోభయాత్ర మాత్రం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగింది, శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# లక్షలతో నిర్మించిన సేంద్రీయ ఎరువుల కేంద్రం నిరుపయోగం







- పర్యవేక్షణ లోపంతో డంపింగ్ యార్డ్
- చెత్తను కాల్చి చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు
- వాయు కాలుష్యంతో పరేషాన్లో డబుల్ బెడ్ రూమ్ వాసులు

**ఖానాపూర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** లక్ష్యంతో లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నిర్మాణాల పట్ల లక్ష్యం లేక, పర్యవేక్షణ లోపంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ శివారులో గల డంపింగ్ యార్డ్ ప్రక్కన లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన సేంద్రీయ ఎరువుల తయారీ కేంద్రం మరుగున పడిందని, పట్టణ మున్సిపాలిటీ నిర్వాకం వల్లనే ఈ కేంద్రం లక్ష్యం నెరవేరలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఖానాపూర్ పట్టణంలో స్వచ్ఛ భారత్ లో భాగంగా, తడి, పొడి చెత్తను వేరు చేసి పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మున్సిపాలిటీ అధికారులు పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ పక్కన ఒక సేంద్రీయ ఎరువుల తయారీ కేంద్రాన్ని, పొడి వనరుల సేకరణ కేంద్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు.దీని ప్రకారం మున్సిపాలిటీ సిబ్బంది పట్టణంలో ఇంటింటి నుండి తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలి. తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువులను తయారు చేసి రైతులకు తక్కువ ధరకు అందించాలి అనే లక్ష్యం ఉంది ఇది కాస్త నీరు గారు పోయిందని స్థానికులు వాపోతున్నారు . పొడి చెత్తలోని ప్లాస్టిక్, ఇనుము, కాగితం వంటి వాటిని వేరు చేసి రీసైక్లింగ్ కు పంపించాలి. ఇదీ అసలు ప్రణాళిక.కానీ క్షేత్రస్థాయిలో జరుగుతున్నది దీనికి పూర్తి భిన్నంగా ఉంది. మున్సిపాలిటీ సిబ్బంది తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం లేదు. రెండింటినీ కలిపి ఒకే ట్రాక్టర్ లో తీసుకువచ్చి డంపింగ్ యార్డులో విచ్చలవిడిగా పారబోయడంవల్ల తడి, పొడి చెత్త కలిసిపోవడం వల్ల సేంద్రీయ ఎరువులు తయారు చేయడానికి వీలు లేకుండా పోయింది. అలాగే రీసైక్లింగ్ కూడా చేయడం సాధ్యం కావడం లేదు. దీంతో లక్షలతో కట్టిన షెడ్లు, యంత్రాలు నిరుపయోగంగా మారాయి. తడి, పొడి చెత్త కలిపి పారవేయడం వల్ల అక్కడ ఆహార వ్యర్థాల కోసం వచ్చే ఆవులు, ఇతర పశువులు ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్రమాదకర వ్యర్థాలను తిని రోగాల బారిన పడుతున్నాయి. పాలు ఇచ్చే పశువుల ఆరోగ్యం దెబ్బతింటోంది. మరోవైపు డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తకు గుర్తుతెలియని కొందరు నిప్పు పెడుతుండడంతో విషవాయువులు వెలువడుతున్నాయి. డంపింగ్ యార్డుకు కొద్ది దూరంలోనే డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయం ఉంది. చెత్తను కాల్చడం వల్ల వచ్చే దట్టమైన పొగతో ఆ కాలనీ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పొగ కారణంగా పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులతో, కంటి మంటలతో ఆస్పత్రుల పాలవుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.ఈ డంపింగ్ యార్డును ఇక్కడి నుండి తొలగించాలని లేదా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని డబుల్ బెడ్ రూం వాసులు అనేకసార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేసి, మరుగున పడ్డ సేంద్రీయ ఎరువుల తయారీ కేంద్రాన్ని తిరిగి పునరుద్ధరించి, సేంద్రీయ ఎరువులు తయారయ్యేలా చూడాలని, డంపింగ్ యార్డులో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, చెత్తను కాల్చే గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని ఏ లక్ష్యంతో నైతే ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందో ఆ లక్ష్యాన్ని పూర్తి చేసి ప్రజలకు మేలు చేయవలసి నా అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# పొన్కల్‌లో గణనాథుడికి ఘనంగా కుంకుమార్చన





**మామడ సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో గంగపుత్ర భీష్మ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతికి పూజ, ప్రత్యేక అలంకరణ, దీపారాధన నిర్వహించి అనంతరం కుంకుమార్చన చేపట్టారు. భక్తులు సామూహికంగా కుంకుమార్చనలో పాల్గొని గణనాథుడిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వినాయక మండపం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంతో భక్తి వాతావరణం నెలకొంది. మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ పూజల్లో పాల్గొనగా, యువత కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గంగపుత్ర భీష్మ యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులను భాగస్వామ్యం చేస్తూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతలో భక్తిభావంతో పాటు ఐక్యత, సేవా స్ఫూర్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం..





- యాపల్ గూడలో రూ. 52 వేలు పలికిన గణేష్ లడ్డూ!
- ఉత్సాహంగా సాగిన లడ్డూ వేలం పాట
- స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకున్న నల్ల సంతోష్

**అదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ మండలం యాపల్ గూడ గ్రామంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ముగించుకున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. శోభాయాత్రకు ముందు మండపం వద్ద గణపతి లడ్డూ వేలం పాటను నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన పలువురు భక్తులు, గ్రామస్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని పోటీపడ్డారు. పోటీ తీవ్రంగా సాగిన నేపథ్యంలో చివరికి గ్రామానికి చెందిన నల్ల (గూడ) సంతోష్ అత్యధికంగా రూ. 52,000/- (ఏభై రెండు వేల రూపాయలు) పలికి గణనాథుని దివ్య లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. లడ్డూ వేలం పాట సాగుతున్నంత సేపు భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక నినాదాలతో ఆ ప్రాంతమంతా అత్యంత ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో పాటు మున్నూరు కాపు సంఘం పెద్దలు గంద్రత్ రమేష్, కిష్టయ్య, సంతోష్, నీలం రాకేష్, నగేష్, లస్మన్న, నరేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రుల ప్రారంభం నుండి నిమజ్జనం వరకు ఉత్సవాలను అత్యంత విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామస్థులకు, భక్తులకు మరియు యువకులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## న్యూ హనుమాన్ యూత్ గణేష్ మండపాన్ని దర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో న్యూ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి కృపతో బోథ్ నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, స్థానిక నాయకులు సుజీల్, రాథోడ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల ఆంగ్ల విభాగాధిపతిగా జన్నారం వాసి




**జన్నారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** ఉత్తర తెలంగాణలో ఉన్నత చదువులకు నెలవైన, వరంగల్ లోని ప్రసిద్ధ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల ఆంగ్ల విభాగాధిపతిగా జన్నారం మండలం అక్కపెల్లిగూడకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ జూల సత్యనారాయణ నియమితులయ్యారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ కళాశాల ఈ ఏడాది శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటోంది. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహోన్నత వ్యక్తులు చదువుకున్న ఈ చారిత్రక కళాశాల ఆంగ్ల విభాగానికి హెడ్‌గా నియమితులు కావడం ఎంతో గర్వంగా ఉందని సత్యనారాయణ పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆయనను అభినందించారు.

## రైతు, కార్మిక సమస్యలపై ఐక్య పోరాటాలు

### ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల పోస్టర్లు విడుదల



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న అన్నారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ నాలుగో జాతీయ మహాసభల పోస్టర్లను గురువారం జనకపూర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా పోషన్న మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంట ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని, రైతుల రుణమాఫీ, పంట రుణాలు, పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, పేదలకు 35 కిలోల బియ్యం పంపిణీ కొనసాగించాలని కోరారు. తెలంగాణలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగించాలని, రైతులపై అదనపు విద్యుత్ భారం పడకుండా చూడాలని అన్నారు. మహాసభలకు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరన్న, జగజంపుల తిరుపతి, బండారి తిరుపతి, రాపల్లి రాజన్న, రవి, సంజీవ్, జాడే విలాస్, అలిక్‌బాయ్, పులి రాజన్న, జాడే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కరెంటు కుట్రలను బయటపెడతాం

- తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- షడ్డింగ్‌తో పరిశ్రమలు, వ్యవసాయంపై ప్రభావం:
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సింగరేణి హెడ్ఆఫీస్ వద్ద బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నేతల ధర్నా






**హైదరాబాద్, 24, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ కరెంటు కుట్రలను బయటపెడతామని తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ కోతలు, షడ్డింగ్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, టీజీబీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి హెడ్ఆఫీస్ వద్ద బీఆర్ఎస్, అనుబంధ సింగరేణి కార్మిక సంఘం టివిజికెఎస్ నేతలు ధర్నాను నిర్వహించారు.

కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, టీజీబీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ కోతలు, షడ్డింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా గృహ వినియోగదారులతో పాటు పరిశ్రమలు, వ్యవసాయ రంగం కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అ న్నారు.

పరిశ్రమలకు ఇప్పటికే పవర్ హాలిడే ప్రకటించారని, రాబోయే యాసంగి, వేసవి పంటలకు కూడా విద్యుత్ సరఫరాపై ఆంక్షలు విధించే పరిస్థితి ఉందని ఆయన ఆరోపించారు. థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు సింగరేణి నుంచి సరిపడా బొగ్గు సరఫరా కాకపోవడం వల్లే విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు సుమారు రూ.52 వేల కోట్ల నుంచి రూ.60 వేల కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు సంస్థ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపుతున్నాయని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి తగ్గడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు.

కేసీఆర్ పాలనలో బొగ్గు ఉత్పత్తి అధికంగా ఉండేదని, ప్రస్తుతం ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని ఆయన ఆరోపించారు. గతంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని చెప్పిన పరిస్థితి నుంచి ప్రస్తుతం కనీసం ఆరు గంటల విద్యుత్ కూడా అందని దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. విద్యుత్ రంగంలో నెలకొన్న పరిస్థితులు, విద్యుత్ షడ్డింగ్, సింగరేణి సంస్థకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పవర్ స్టేషన్లు, సింగరేణి భవన్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు నేతలు తెలిపారు. విద్యుత్ కోతలు, షడ్డింగ్‌పై ఎంపీకి వినతి పత్రం అందించి ప్రశ్నించినప్ప టికీ అధికారులు సరైన సమాధానం చెప్పలేకపోతు న్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పెట్టం లక్ష్మణ్, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్‌రెడ్డి, ఏరియా కార్యదర్శి గొర్ల సంతోష్, ట్రెజరర్ చిలుకూరి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మారేపల్లి వెంకటరమణ పట్వర్ధన్‌కు ప్రతిభా పురస్కారం



**మంచిర్యాల, 24, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** అవధాన రంగంలో విశేష సేవలందిస్తున్న జిల్లా సాహిత్య సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మారేపల్లి వెంకటర మణ పట్వర్ధన్‌ను సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యా లయం 2026 సంవత్సరానికి ప్రతిభా పురస్కారానికి ఎం పిక చేసింది. అవధాన రంగంలో డాక్టర్ మారేపల్లి వెంకటర మణ పట్వర్ధన్ అందిస్తున్న విశేష సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల మంచిర్యాల జిల్లా సాహిత్య సంరక్షణ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్య రంగానికి, ముఖ్యంగా అవధాన ప్రక్రియకు ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని అ న్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా సాహిత్య సంరక్షణ సమితి అధ్యక్షులు దండనాయకుల వామన్‌రావు, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ మారేపల్లి వెంకటరమణ పట్వర్ధన్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని సాహిత్య సేవలు అందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పోషకాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం

- కందిరీగ తండాలో పోషణ మాసం కార్యక్రమం

వనపర్తి, సెప్టెంబరు 24 (ప్రజాజ్యోతి): ప్రతి గర్భిణి, బాలింత పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సర్పంచ్ రాజు నాయక్ సూచించారు. కందిరీగ తండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం సర్పంచ్



ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన గంటలోపే తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని సూచించారు. తల్లులు, చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హాజీరా బేగం, పంచాయతీ కార్యదర్శి రాధ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, డీలర్, తల్లులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వనపర్తి టాపర్ నజీరాకు రూ.లక్ష పురస్కారం

- ఎస్సెస్సీలో అత్యుత్తమ ఫలితం.. గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం

వనపర్తి, సెప్టెంబరు 24 (ప్రజాజ్యోతి): గత విద్యా సంవత్సరంలో పదో తరగతి (SSC) ఫలితాల్లో 600 మార్కులకు 566 సాధించి వనపర్తి నియోజకవర్గ టాపర్‌గా నిలిచిన జెడ్పీ ఉన్నత పాఠశాల (హరిజనవాడ) విద్యార్థిని నజీరాకు రూ.లక్ష నగదు పురస్కారం లభించింది. శ్రీరామ్ చిట్స్ అండ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో గురువారం గచ్చిబౌలిలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్





శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకున్నారు. నజీరా ప్రతిభ పాఠశాలకే గర్వకారణమని ప్రధానోపాధ్యాయుడు సూర చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయుడు వాకిట రవికుమార్ అన్నారు. ఆమె విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల శ్రేయోభిలాషులు నజీరాను అభినందించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భోజరాజు, ధారపోగు వెంకటేశు, విశ్వంబాబు తదితరులు విద్యార్థినిని, ఉపాధ్యాయులను ప్రశంసించారు.

## చేనేత కార్మికుల భద్రతకు జెడ్ఈడీ సహకారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జెడ్ఈడీ సర్వే.. ప్రస్తుతం గద్వాల ప్రాంతంలో కొనసాగింపు

అలంపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఎం.ఎస్. ఎంఈ శాఖ అనుసంధానంతో జెడ్.జీరో డిఫెక్ట్ జీరో ఎఫ్ఫెక్ కార్యక్రమం ద్వారా చేనేత కార్మికులకు భద్రతా సహకారం అందిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి, అయిజ, గట్టు, మాచర్ల తదితర ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు. ప్రస్తుతం






గద్వాల ప్రాంతంలో సర్వే కొనసాగుతోంది. జెడ్ఈడీ ప్రతినిధులు, సర్వేయర్లు చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి మగ్గాలను పరిశీలించి జియో ట్యాగింగ్‌తో సంబంధం లేకుండా మగ్గం ఉన్న ప్రతి కార్మికుడికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఆధారంగా జెడ్ఈడీ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. చేనేత కార్మికుల ఇళ్లలో మగ్గాలతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలు, చెక్క సామగ్రి, వార్ప్, కాటన్, జరీ, విలువైన చీరలు ఉండటంతో అగ్ని ప్రమాదాల సమయంలో తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని జెడ్ఈడీ కార్యక్రమం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అర్హులైన చేనేత కార్మికులకు 3 కేజీల అగ్నిమాపక సిలిండర్‌ను ఉచితంగా అందిస్తున్నారు. జెడ్ఈడీ రిజిస్ట్రేషన్‌కు ముందుగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అధికారులు తెలిపారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌లో బ్యాంకు, ఆధార్, పాన్ వివరాలతో పాటు పరిశ్రమ పేరు, పనిచేసే కార్మికుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగానే జెడ్ఈడీ రిజిస్ట్రేషన్ చేస్తామని సర్వే చేస్తున్న వారు అరవింద్, ఉరుకుంద తెలిపారు. చేనేత కార్మికులందరూ తప్పనిసరిగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకుని, అనంతరం జెడ్ఈడీ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## అయిజ ఎంపీడీవో గా గడ్డం కృష్ణయ్య



అలంపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ ఎంపిడీవోగా గడ్డం కృష్ణయ్య బాధ్యతలు గురువారం చేపట్టారు. సిద్దిపేట జిల్లా, కోహెడ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై అయిజకు వచ్చారు. ఆయన బాధ్యతలు తీసుకున్నారు.

## అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్య పరీక్షలు

అలంపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఆరోగ్య పాఠశాల అనే కార్యక్రమంలో భాగంగా గురువారం అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది



ఇందులో భాగంగా విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ మరియు హిమో గ్లోబిన్ శాతం పరీక్షలు చేయడం జరిగింది మరియు కంటికి సంబంధించిన జబ్బులు తర్వాత పంటి సమస్యలు బాలికలకు రుతుస్రావ సంబంధిత సమస్యలను చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పి ఎస్ సి సిబ్బంది మరియు ఆర్ బి ఎస్ కే సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

- వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి బ్యూరో) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్ రులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో..వినియోగిస్తున్న మెటీరియల్ నాణ్యతతో పాటు, పనుల్లో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలను పరిశీ పనుల పురోగతిపై పాఠశాలల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడమే తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల





కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని వంగూరు, పోల్కంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ సభ్యు లు , సబ్ కలెక్టర్ సలోని చాబ్రా లతో కలిసి, పాఠశాలలో నిర్మానులకు సంబంధించిన ప్రభుత్వం ఆమోదించిన మ్యాపులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్పరిశీలించారు. ప్రస్తుత నిర్మాణాలు మ్యాపులకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అన్నయ అంశాలను అధికా లించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మ్యాప్, డిజైన్, నిర్మాణ ప్రణాళిక ప్రకారమే పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. నిర్మాణ సామగ్రి నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, ప్రతి నిర్మాణ దశలో నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తదుపరి పనులను చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. పాఠశాల భవనాలు ఆకర్షణీయంగా ఉండటంతో పాటు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూరేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాలల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేగంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ఆమోదించిన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- హెచ్‌బీ పరీక్షలు తప్పనిసరి.. రక్తహీనత నివారణకు చర్యలు: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 24 (ప్రజాజ్యోతి): గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్యాధికారులను ఆదేశించారు. మైన చికిత్స, మందులు అందించాలని సూచించారు. రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవడంతోపాటు ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్కానింగ్ గదిని పరిశీలించి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. దోమల వృద్ధికి అవకాశం లేకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. వైద్య, సంక్షేమ శాఖల సమన్వయంతో మండలాల వారీగా ఎదుగుదల లోపం ఉన్న





గురువారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్)ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన గర్భిణీల పరీక్షల విభాగం, వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు, మందులు, పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. గర్భిణీలకు హెచ్‌బీ స్థాయిని తప్పనిసరిగా పరీక్షించి, ఫలితాలను బట్టి అవసర రిజిస్టర్లను తనిఖీ చేశారు. వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. జ్వరంతో వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు నిర్వహించి, నిర్ధారణకు అనుగుణంగా చికిత్స అందించాలని ఆదేశించారు. ఇటీవల వర్షాలకు క్రిటికల్ కేర్ యూనిట్ పరిసరాల్లో నిలిచిన నీటిని తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని చిన్నారులను గుర్తించి పోషకాహార పునరావాస కేంద్రానికి (ఎన్ఆర్‌సీ) తరలించి చికిత్స అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, జీజీహెచ్ సూపరింటెండెంట్ చంద్ర మోహన్, ఆర్ఎంవో సాయినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- గడువులోగా పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ హేమంత్, కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో ) ఉప్పునుంతల మండలం రాయిచేడ్ గ్రామంలో అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి, పాఠశాల నిర్మాణానికి చేపట్టాల్సిన పనులు, ప్రస్తుత పనుల పురోగతి, నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ సామగ్రి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలతో పాటు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా పాఠశాల నిర్మాణాన్ని చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తరగతి గదులు, విద్యార్థుల వసతి, భోజన సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, క్రీడా సౌకర్యాలు తదితర అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పనుల్లో జాప్యం జరగకుండా



సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచందర్, ఏఈ కోటేశ్వర్, కంపెనీ విభాగానికి చెందిన ఇంజనీర్లు అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వినియోగిస్తేనే భవిష్యత్ తరాల మనుగడ:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్‌లో జోగులాంబ గద్వాల నీటి నిర్వహణపై కలెక్టర్ ప్రజెంటేషన్

గద్వాల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎల్‌నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని,అప్పుడే భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించగలమని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ నెల 20 నుంచి 26వ,తేదీ వరకు నిర్వహిస్తున్న 9వ,ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్‌లో ప్రత్యేక ఆహ్వానం మేరకు కలెక్టర్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో అమలు చేస్తున్న ఉత్తమ నీటి నిర్వహణ పద్ధతులపై ప్రజెంటేషన్ ఇచ్చారు.జిల్లాలో రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, విబిజి రామ్ జీ పథకం ద్వారా జల సంరక్షణ పనులు చేపట్టడం,ఆయిల్‌పామ్ సాగు విస్తరణ,ఉద్యాన పంటలు,సూక్ష్మ సేద్యం,మత్స్య సంపద అభివృద్ధి వంటి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు.విబిజి రామ్ జీ పథకం కింద ఎక్కువ సంఖ్యలో జల సంరక్షణ పనులను గుర్తించి చేపట్టడం ద్వారా కరువు పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు.నీటి సంరక్షణ,వ్యవసాయ వైవిధ్యీకరణ,భూగర్భ జలాల రీచార్జ్‌తో పాటు ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో అమలు చేస్తున్న సమగ్ర నీటి నిర్వహణ విధానాలను వివరించారు.గ్రామాల్లో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణంతోపాటు రైతుల పొలాల్లో పంట కుంటలు,కమ్యూనిటీ సోక్‌పిట్లు,ఊట కుంటలను నిర్మించాల్సిన ఆవశ్యకతను వివరించారు.బిందు సేద్యం ద్వారా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని,తక్కువ నీటితో పంటలను సాగు చేయడంతో పాటు కలుపు మొక్కల పెరుగుదలను నియంత్రించేందుకు మైక్రో ఇరిగేషన్ విధానాలను విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.సామాజిక అడవుల పెంపకం, చెక్‌డ్యామ్‌ల నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని తెలిపారు. పచ్చదనం పెంపుతో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతోపాటు కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.జల సంరక్షణకు ప్రభుత్వాలకే పరిమితం కాకుండా స్వచ్ఛంద సంస్థలు,పర్యావరణవేత్తలు, ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.జాతీయ






స్థాయి వేదికపై జోగులాంబ గద్వాల జిల్లాలో అమలు చేస్తున్న నీటి సంరక్షణ,నీటి వనరుల అభివృద్ధి కార్యక్రమాలను వివరించే అవకాశం కల్పించిన నిర్వాహకులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణింపు:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణీ ప్రారంభం

గద్వాల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో మెరుగ్గా రాణించగలరని జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రత్యేకంగా స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు 'ఆరోగ్య పాఠశాల' పేరుతో రూపొందించిన






స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం గద్వాలలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పలువురు విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వాటికి సంబంధించిన వివరాలను హెల్త్ ప్రొఫైల్ కార్డుల్లో నమోదు చేస్తామని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అనుసరించి అవసరమైన వైద్య చికిత్స అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు.విద్యార్థులు ఆకుకూరలు,పండ్లు,మాంసకృత్తులతో కూడిన పౌష్టికాహారాన్ని సమతుల్యంగా తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతోపాటు రాగిజావ అందిస్తున్నందున విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వం త్వరలోనే పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా రెసిడెన్షియల్, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సంధ్య కిరణ్మయి,కౌన్సిలర్ వేదవతి,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సవారన్న, వైద్యాధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలను వెట్టి చాకిరి చేస్తున్న అన్న మాట అవాస్తవం

గద్వాల డీ.ఎం.హెచ్.ఓ విచారణలో వాస్తవాలు వెల్లడి..విధులకు సంబంధం లేని పనులు చేయించడం లేదని నిర్ధారణ

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 24: జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల ఆరోగ్యశాఖ కేంద్రంలో ఆశా కార్యకర్తలతో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధం లేని పనులు






చేయిస్తున్నారంటూ ఇటీవల ప్రచురితమైన కథనంలో చేసిన ఆరోపణలు వాస్తవ విరుద్ధమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డీ.ఎం.హెచ్.ఓ.సంధ్యా కిరణ్ మై.చేపట్టిన విచారణలో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు. ఆశా కార్యకర్తలపై విధులకు సంబంధం లేని పనులు,ఇతర శాఖలకు సంబంధించిన బాధ్యతలు అప్పగిస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలపై డీ.ఎం.హెచ్.ఓ విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందితో వివరాలు సేకరించి,క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించినట్లు తెలిపారు.

"విచారణలో ఆశా కార్యకర్తలతో నిబంధనలకు విరుద్ధంగా లేదా వైద్య ఆరోగ్య శాఖ విధులకు సంబంధం లేని పనులు చేయించడం లేదని నిర్ధారణ అయినట్లు అధికారులు వెల్లడించారు.దీంతో ఆశా కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలకు ఆధారం లేదని స్పష్టం చేశారు.

"ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని,అధికారికంగా నిర్ధారించని ఆరోపణలను ప్రచారం చేయడం వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిపై అపోహలు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు సెయింట్ థామస్ విద్యార్థులు

వనపర్తి, సెప్టెంబరు 24 (ప్రజాజ్యోతి): పట్టణంలోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల వనపర్తిలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన అరుణ్, రోహిత్ ప్రతిభ కనబరిచారు. అండర్–16 జావెలిన్ త్రో విభాగంలో అరుణ్, లాంగ్‌జంప్‌లో రోహిత్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి



పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జరగనున్న 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్–2026లో వారు పాల్గొననున్నారు. విద్యార్థుల ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాదర్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వినాయక నిమజ్జనానికి వైద్య సేవల ఏర్పాట్లు

వైద్య శిబిరాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో మధుసూదన్




**కాటారం, సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వినాయక నిమజ్జనం సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి హాజరయ్యే భక్తులు, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు శిబిరాన్ని అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ మధుసూదన్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత తదితర వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర, రాష్ట్ర బృందం

– కుష్టు వ్యాధి నిర్మూలనపై సమీక్ష



**కాటారం, సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలు చేస్తున్న జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం (ఎన్ఎస్ఈపీ) కార్యకలాపాలను కేంద్ర, రాష్ట్ర స్థాయి బృందం బుధవారం పరిశీలించింది. కార్యక్రమం అమలు తీరు, రికార్డుల నిర్వహణ, కుష్టు వ్యాధి గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ తదితర అంశాలను బృందం సమీక్షించింది. కేంద్ర పరిశీలకులు డాక్టర్ వీర కుమారన్, రాష్ట్ర లెప్రసీ బృందం సభ్యులు డాక్టర్ నాగరాజు, వెంకటేశ్వర్ రావు, జిల్లా లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్ తదితరులు పీహెచ్సీని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమావేశమై కుష్టు వ్యాధి గుర్తింపు, చికిత్స, రోగుల ఫాలోఅప్, రికార్డుల నిర్వహణ, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న విధానంపై వివరాలు తెలుసుకున్నారు. పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ హారిక, పీఎంఓలు మల్లయ్య, భోజనాయక్, హెల్త్ అసిస్టెంట్లు రాజు, పరమేశ్వర్ తదితరులు కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను బృందానికి సమర్పించి అమలు వివరాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరకుమారన్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి బాధితులకు సకాలంలో చికిత్స అందించాలన్నారు. వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నిర్మూలనకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు, సిబ్బంది, సంబంధిత ఎన్ఎల్ ఈపీ సిబ్బంది పాల్గొన్నారు.

## సహజ అటవీ సంపదను కాపాడాలి

కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ డాక్టర్ ప్రభాకర్



**కాటారం, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** సహజ అటవీ సంపదను పరిరక్షించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ డాక్టర్ ప్రభాకర్ అటవీశాఖ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కాటారం రేంజ్ పరిధిలోని చింతకాని అటవీ సెక్షన్, బీట్‌లోని సహజ అటవీ ప్రాంతాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ అధికారి కిష్టగౌడ్, మహాదేవపూర్ ఎఫ్ఏఓ సందీప్‌రెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలోని సహజ సంపద, పచ్చదనం, వన్యప్రాణుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించారు. అటవీ ప్రాంతంలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, సహజ అడవుల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అటవీ సంరక్షణకు సంబంధించి ఉన్నతాధికారులు ఇచ్చే సూచనలు, ఆదేశాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అడవుల రక్షణలో సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సహజ వనరులను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో కాటారం రేంజర్ స్వాతి, డిప్యూటీ రేంజర్ సురేందర్, యమన్పల్లి డీవైఆర్ జాన్సీరాణి, చింతకాని, దామరకుంట సెక్షన్ ఎఫ్ఎస్ఓలు కిరణ్, చంద్రశేఖర్, ఎఫ్‌బీఓలు రాజేందర్, కోట సంజీవ్, హరీష, మోనాకౌసర్, డ్రైవర్లు, బేస్‌క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు.

## గారే వీరయ్య కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

–100 కేజీల బియ్యం నూనె క్యాన్లను అందజేత
– చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం కొత్త రాయపర్తి లోగారే వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం గురువారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి ఫౌండేషన్ తరపున 100 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గారే నర్సయ్య, చందు రామ్, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గారే యకూబ్, గారే నరేష్, ఐత జంపి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

– చెరువులు, వాగులు, నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి..
– ఇబ్బందులు ఎదురయ్యే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి..
– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..




**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ నుంచి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ నిర్వహించి వర్షాల పరిస్థితిపై సమీక్షించారు.

జిల్లాలో వర్ష ప్రభావం, మండలాల వారీగా నమోదైన వర్షపాతం, చెరువులు, వాగులు, వంకలు, రహదారుల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో వర్షాల సమయంలో సమస్యలు ఎదురైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

వేలేరు, ఆత్మకూర్ మండలాల్లో బుధవారం అధిక వర్షపాతం నమోదైందని కలెక్టర్ తెలిపారు. గురువారం, శుక్రవారం కూడా ఆకస్మికంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాగులు, వంకలు పొంగిపొర్లి రహదారులపైకి వరద నీరు వచ్చే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

చెరువులు, వాగులు, వంకల వద్ద నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట్ల ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని చెరువుల్లో నీటి నిల్వలు, నీటి ప్రవాహ పరిస్థితులపై సాగునీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు వివరాలు సేకరించాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో అధికారులు తమ పరిధిలో స్థానికంగా అందుబాటులో ఉండి, సమస్య తలెత్తిన వెంటనే క్షేత్రస్థాయిలో స్పందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను వెంటనే తొలగించి, ప్రధాన నాలాల్లో వరద నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు జేసీబీలు, ఇతర యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్‌లో అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర సమాచారంపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. రహదారులు, వాగులు, వంకలు, చెరువులు, డ్రైనేజీ వ్యవస్థలపై నిరంతరం నిఘా ఉంచాలని, వర్షాల కారణంగా ఎక్కడైనా నష్టం సంభవిస్తే వెంటనే వివరాలను నివేదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్ వెంకన్న, జడ్పీ సీఈఓ శేషాద్రి, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, సాగునీటి పారుదల శాఖ ఈఈ మంగీలాల్, ఆర్అండ్‌బీ ఈఈ దేవిక చౌహాన్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి




**రాయపర్తి సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ముందుగా రాయపర్తి మండలం కొలను పల్లి గ్రామానికి చేరుకుని ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణమాచార్యులు ను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.




త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం రాయపర్తి మండలం సూర్య తశీడకు వెళ్లి, అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్న తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు హమ్య నాయక్ ని పరామర్శిం చారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన వైద్య చికిత్సను నిర్లక్ష్యం చేయకుండా తీసుకోవాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నాయకులిద్దరూ త్వరగా కోలుకుని ప్రజా సేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు.


## పోషకాహారంపై క్విజ్‌తో తల్లులకు అవగాహన



**కన్నాయిగూడెం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** పోషణ్ మాసం--2026లో భాగంగా దేవదుల అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషకాహారం, శిశు సంరక్షణ పద్ధతులపై క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి పాల్గొని తల్లులు, తల్లిదండ్రులు, సంరక్షకులు, కమ్యూనిటీ సభ్యులకు పోషకాహారం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భధారణ నుంచి బిడ్డకు రెండేళ్లు పూర్తయ్యే వరకు తొలి 1,000 రోజుల్లో తల్లి, బిడ్డకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా రక్తహీనతను తగ్గించవచ్చని తెలిపారు. పిల్లల వయస్సుకు అనుగుణంగా సమతుల్య ఆహారం అందించడం, తల్లిపాలు, అనుబంధ ఆహారం ప్రాధాన్యతపై వివరించారు. పిల్లలకు ఆహారం అందించే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. స్థానికంగా లభించే రాగులు, జొన్నలు, మినుములు, పెసరపప్పు వంటి పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు, పప్పుధాన్యాలతో పిల్లలకు వివిధ ఆహార పదార్థాలను తయారు చేసి అందించవచ్చని వివరించారు. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల పిల్లలకు కలిగే అనారోగ్య సమస్యలపై కూడా అవగాహన కల్పించారు. క్విజ్ పోటీ ద్వారా పిల్లల పోషణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై తల్లులకు అవగాహనను మరింత బలోపేతం చేశారు. కార్యక్రమంలో పిల్లలు, తల్లులు, తల్లిదండ్రులు, సంరక్షకులు, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయం : మంత్రి సీతక్క



- సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూనే మల్లూరు క్షేత్రాభివృద్ధి.
- రూ.కోట్లు కుమ్మరించినా రాని ప్రకృతి సంపదను కాపాడుకోవాలి.
- త్వరలోనే సమగ్ర మాస్టర్ ప్లాన్ • అధికారులతో సమీక్ష సమావేశం
- నూతన గోశాల నిర్మాణానికి భూమిపూజ.

**మంగపేట, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లోని అరుదైన సహజసిద్ధ ప్రకృతి వాతావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా, క్షేత్ర విశిష్టత ప్రతిబింబించేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు (మాస్టర్ ప్లాన్) రూపొందిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. గురువారం మంగపేట మండలంలోని మల్లూరు క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సందర్శించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ ప్రాంగ ణంలో నూతనంగా నిర్మించనున్న గోశాలకు కలెక్టర్‌తో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం దేవాదాయ, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. "మల్లూరులోని దట్టమైన అడవులు, వందల ఏళ్ల నాటి వృక్షాలు, స్వచ్ఛమైన గాలి, సహజ జలవనరులు ఎంతో అరుదైన ప్రకృతి సంపద. ఎంత ఖర్చు చేసినా ఇటువంటి ఆహ్లాదకర వాతావరణాన్ని తిరిగి కొనుగోలు చేయలేము. కాబట్టి అభివృద్ధి పనుల వల్ల ప్రకృతికి గానీ, స్థానికులకు గానీ ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పెరిగే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి గదులు, వాహనాల నిలుపుదల (పార్కింగ్), సులువైన రాకపోకలకు అనువైన మార్గాలను మాస్టర్ ప్లాన్‌లో చేర్చాలని, ఆలయ చరిత్ర, స్థల పురాణ నేపథ్యం, స్వామివారి మహిమలను వివరించేలా ఆకర్షణీయమైన శిల్పాలు, విగ్రహాలను ఏర్పాటు చేసి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాటు చేయాలని, రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ మండప విస్తరణ, వసతి గదులు, కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, ఆలయ ఈఓ వీరస్వామి, తహసిల్దార్ రవీందర్, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**మంగపేట సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని రైతువేదిక నందు పలు గ్రామాలకు చెందిన 25 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను గురువారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, తహసిల్దార్ తోట రవీందర్, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేత



**రాయపర్తి, సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గౌరి సుమన్ ఇటీవల పాముకాటు కు గురై చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న సుమన్ 2007-2008 పదవ తరగతి చదువుకున్న బాల్య స్నేహితులు గురువారం సుమన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం నూనె క్యాన్ తోపాటు నిత్యా వసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గారే విష్ణు, శీలం రాజేశ్వర్ రావు, గారే సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణనాథుడి నిమజ్జనం




**కాటారం, సెప్టెంబర్, 24 ప్రజాజ్యోతి :** మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు బుధవారం ప్రశాంతంగా కొనసాగాయి. నిమజ్జనానికి ముందు భక్తులు, మహిళలు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. అనంతరం గణనాథుడి విగ్రహాలను అలంకరించిన వాహనాల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు జై గణేశ్ నినాదాలతో సందడి చేస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. యువత, మహిళలు కోలాటాలు వేస్తూ ఊరేగింపులో పాల్గొనడం పలువురిని ఆకట్టుకుంది. ఆయా గ్రామాల నుంచి గణనాథుడి విగ్రహాలను కాళేశ్వరం నదికి తరలించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కాటారం ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం..




**పరకాల సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** తోటి మిత్రుడి తండ్రి మృతిచెందడంతో అతని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సీ--2009 బ్యాచ్‌లో కలిసి చదువుకున్న ఆకుతోట దినేష్ తండ్రి ఆకుతోట ఆదిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో దినేష్ కుటుంబానికి తమవంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో అతని స్నేహితులు కలిసి రూ.14 వేల ఆర్థిక సాయం అందజేశారు. తండ్రిని కోల్పోయిన మిత్రుడికి ఆర్థికంగా అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి కుమారస్వామి, గిరుగుల విక్రం, అచ్చ ప్రశాంత్, బుర్రి కిరణ్, ఇంజపెల్లి అశోక్, రాజు, మహేష్, తిరుపతి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**కాటారం, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సోమోజి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారిణి పద్మిని ఆదేశాల మేరకు ప్రవేశాల ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 22, బైపీసీ గ్రూపులో 16 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. పదో తరగతి పూర్తి చేసిన అర్హులైన గిరిజన విద్యార్థులు ఈ నెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఐదో తరగతిలో 40, 7వ తరగతిలో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు బదిలీ పత్రం, ఆధార్ కార్డు, నాలుగు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, స్టడీ సర్టిఫికెట్, కులం, ఆదాయ ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9490957308 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ



**కాటారం, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** మండలంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గురువారం పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని బస్వాపూర్‌లో వెన్నపురెడ్డి సమ్మిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామినిచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు జోడు శ్రీనివాస్, మానెం రాజబాబు, జక్కు శ్రావణ్, కొండపర్తి రవి, చీర్ల తిరుపతిరెడ్డి, జెల్ల మోహన్ రాజ్, దుర్గారావు, తులిసెగారి శ్రీనివాస్, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

# తెలంగాణను మళ్లీ చీకట్లోకి నెడుతున్న కాంగ్రెస్ సర్కార్

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ధ్వజం

దేవరకొండ, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి) :



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యం, చేతకానితనం వల్లే రాష్ట్రం మళ్లీ చీకటి రోజుల వైపు వెళ్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం, యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఉత్పత్తి నిలిచిపోవడంపై ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై పలు ప్రశ్నలను సంధించారు. బొగ్గు ఉన్నా విద్యుత్ ఉత్పత్తి ఎందుకు ఆపారు?: రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యాదాద్రి పవర్ ప్లాంట్‌ను నడపకుండా తెలంగాణ ప్రజలకు కరెంట్ కష్టాలు తెచ్చిపెడుతోంది. జి-9 బొగ్గు పుష్కలంగా ఉన్నా కొరత ఎందుకు?: ప్లాంట్‌కు అవసరమైన జి-9 గ్రేడ్ బొగ్గు పుష్కలంగా అందుబాటులో ఉన్నప్పటికీ, అబద్ధాలు చెప్తూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

**అబద్ధాల పాలన ఇంకెంత కాలం?:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటూ 24 గంటల నిరంతర విద్యుత్ అందిస్తే, నేడు కాంగ్రెస్ సర్కార్ కరెంట్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. అబద్ధాలతో తెలంగాణను ఇంకెంత కాలం పాలిస్తారు ?ప్రభుత్వానికి డిమాండ్: యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను తక్షణమే పూర్తి స్థాయిలో నడిపించాలని, రాష్ట్రవ్యాప్తంగా సాగుకు, గృహ అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. రైతులను, ప్రజలను ఇబ్బంది. పెడితే బీఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## తాటికొల్‌లో వైభవంగా వినాయక లడ్డూ వేలం పాట

### రూ.1,25,116కు దక్కించుకున్న జూలూరు కోటేష్

దేవరకొండ, సెప్టెంబర్ 24,( ప్రజా జ్యోతి) :



తాటికొల్ గ్రామంలోని శివాలయం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణనాథుడి లడ్డూ వేలం పాట భక్తుల ఉత్సాహం, తీవ్ర పోటీ నడుమ సాగింది. గ్రామానికి చెందిన పలువురు భక్తులు ఈ వేలంలో పాల్గొనగా, చివరకు జూలూరు కోటేష్ (తండ్రి వాసుదేవులు) అత్యధికంగా రూ.1,25,116/- పలికి లడ్డూను సొంతం చేసుకున్నారు.లడ్డూను దక్కించుకున్న జూలూరు కోటేష్‌ను శివాలయ దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామస్థులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. స్వామివారి లడ్డూ ప్రసాదం తమకు దక్కడం పట్ల కోటేష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శివాలయ దేవస్థానం కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. లడ్డూ వేలం ద్వారా సేకరించిన మొత్తాన్ని శివాలయ అభివృద్ధి పనులకు, ఉత్సవాల నిర్వహణకు వినియోగించనున్నట్లు వెల్లడించారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన భక్తులకు, గ్రామస్థులకు కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శివాలయ దేవస్థానం కమిటీ అధ్యక్షుడు ఎరుకలి వెంకటేష్, ఉపాధ్యక్షుడు బొడ్డు అంజి, ప్రవీణ్, సతీష్, అనిల్, గణేష్ చింటు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

ఆలేరు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులో 57 ఎన్ఎస్ఎస్ డే వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ రాజారం, నల్లపూలు ముత్యాలు.




గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ డే ఆవిర్భావం గురించి ఇంటిగ్రేషన్ క్యాంపు స్పెషల్ క్యాంపు రెగ్యులర్ ఆక్టివిటీస్ గురించి వివరించారు. ఎన్ ఎస్ ఎస్ వాల్ ఇంటర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్వచ్ఛభారత్ డ్రగ్సు అవేర్నెస్ ఎయిడ్స్ అవేర్నెస్ లీడర్షిప్ క్వాలిటీస్ పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లేశం, ఐక్య సి కోఆర్డినేటర్ ఎన్సి సౌజన్య అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ రవీందర్ కళాశాల అధ్యాపకులు ప్రొఫెసర్ భారతి, నందకుమార్ వెంకటేశ్వర్లు జానయ్య జ్యోతి చైతన్య అనిత లక్ష్మి వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవతోపాటు మానవత్వంలో ముందుంటున్న 108 సిబ్బంది

**15 వేల నగదు మొబైల్ ఆస్పత్రి సిబ్బందికి అప్పగించిన 108 ప్రజా సేవకులు**

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించిన 108 సిబ్బంది**

ఆలేరు సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి):

జనగామ జిల్లా వడ్లకొండ గ్రామానికి చెందిన మహేష్ వ్యక్తి బైక్ పై హైదరాబాదు నుండి స్వంత గ్రామం వడ్లకొండకు ప్రయాణిస్తున్న సమయంలో ఆలేరు పట్టణ కేంద్రంలో అకస్మాత్తుగా జారిపడి కింద పడిపోయాడు అతనికి గాయాలయిన్ స్పృహలో లేకపోవడం వలన 108కు సమాచారం అందించిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని 108 సిబ్బంది గాయాలైన మహేష్ కు నాణ్యమైన ప్రథమ చికిత్సను అందిస్తూ ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో మహేష్ దగ్గర 15000 రూపాయలను మరియు అతని యొక్క మొబైల్ ను అక్కడ ఉన్న స్థానికులు అందజేయడం జరిగింది ఆ యొక్క నగదును వస్తువులను ఆలేరు108 సిబ్బంది మానవత్వంతో హాస్పటల్ సిబ్బందికి ఆలేరులో అందజేయడం జరిగింది ఈఎంటి వెంకటేష్ మరియు పైలెట్ ప్రశాంత్ లను ప్రజలు హాస్పటల్ సిబ్బంది మానవత్వంతో అతని యొక్క నగదును మొబైల్ ను అందజేసినందుకు ప్రశంసించారు.



# ఎడతెరిపిలేని వర్షాలతో మత్తడి దూకుతున్న చెరువులు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. చెరువులు, కుంటల వద్ద చేపల వేటకు వెళ్లొద్దు**

**శిథిలావస్థ భవనాలకు దూరంగా ఉండాలి.. వ్యవసాయ బావుల వద్ద జాగ్రత్త**

**చెరువులను పరిశీలించిన ఆర్డీవో వేణు మాధవరావు, తహసీల్దార్ దయానందం**



తుంగతుర్తి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మండల కేంద్రంలోని వెలుగుపల్లి రోడ్డులో ఉన్న పెద్ద చెరువు అలుగు పోస్తుండడంతో ఆర్డీవో వేణు మాధవరావు, తహసీల్దార్ దయానందం గురువారం చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువులో నీటిమట్టం, అలుగు పరిస్థితిని పరిశీలించిన అధికారులు సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెరువులు, కుంటలు, వాగులు, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో సూచించారు. ముఖ్యంగా చేపల వేట కోసం చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని హెచ్చరించారు.వ్యవసాయ బావుల వద్ద రైతులు, వ్యవసాయ కూలీలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాలతో బావుల చుట్టుపక్కల ప్రాంతాలు జారుడుగా మారే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థకు చేరిన భవనాల్లో ఎవరూ నివాసం ఉండకూడదని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు.మండలంలో వర్షాల పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆర్డీవో ఆదేశించారు.



అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

# భూమి ఉన్న ప్రతీ రైతు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ (రైతు ఐడి) చేసుకోవాలి

**ఈ నెల 30వ తేదీ లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ (రైతు ఐడి) చేసుకోవాలి**

**ఫార్మర్ రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడి) తోనే విత్తనాలు, ఎరువులు మరియు పంటల నమోదు మరియు కొనుగోలు: శరాజీపేట ఏఈఓ భార్గవి**

ఆలేరు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):

ఫార్మర్ రిజిస్ట్రీ రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ఇంకా చేసుకోని రైతులు తమ సమీప వ్యవసాయ కార్యాలయంలో , మీసేవ కార్యాలయంలో మరియు CSC సెంటర్లలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోగలరని శరాజీపేట వ్యవసాయ విస్తరణ



అధికారి భార్గవి తెలిపారు. శరాజీపేట గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ క్యాంపులో భాగంగా మాట్లాడుతూ శరాజీపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో భాగంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేసుకోవాలని కోరారు. ఆగస్టు 13వ తేదీ 2026 వరకు భూమి రిజిస్ట్రేషన్ అయిన ప్రతి ఒక్క రైతు ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్లు భాగంగా రైతుల యొక్క వ్యక్తిగత వివరాలు మరియు ఆధార సంఖ్య మరియు భూమి వివరాలను నమోదు చేయడం ద్వారా ఒక విశిష్టమైన గుర్తింపు సంఖ్యను ప్రభుత్వం జారీ చేస్తుంది. ఈ విశిష్ట సంఖ్య (ఫార్మర్ ఐడి) ఆధారంగానే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు, పంటల నమోదుకు ,పంటల విక్రయానికి మరియు ఎరువుల సరఫరాకు ఈ ఐడి కీలకం కావున ఇప్పటివరకు రైతులు ఎవరైతే ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం నమోదు చేసుకోలేదో వారు వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్(ఫార్మర్ ఐడి) నమోదు పూర్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు గారు,వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

### ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్

ఆలేరు, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్ తెలిపారు.



గురువారం ఆలేరులోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ఆయన అధ్యక్షతన ట్రస్ట్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొట్ల పరమేశ్వర్ మాట్లాడుతూ.. దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని వచ్చే నెల 26వ తేదీ సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ట్రస్ట్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాయిబాబా స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. వార్షికోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ట్రస్ట్ సభ్యులు, భక్తులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. దేవాలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సాయిబాబా దేవాలయం అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను



నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహం నిమజ్జన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడికి వీడ్కోలు పలికారు.ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు కామిటికారి అశోక్, ఎలగందుల శ్రీనివాస్, సముద్రాల సత్యం, సముద్రాల శ్రీనివాస్ (ఐడియా), పల్లా వెంకట్ రెడ్డి, సీతా నవీన్, పడగల రాజేశ్వర్, కందుల నర్సింగరావు, మొగుళ్ల రాజిరెడ్డి తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రూ.45,001కు గణపతి లడ్డూ దక్కించుకున్న గోవింద్ కిరణ్

గరిడేపల్లి,సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):

విజయపురి కాలనీలో సౌజన్య శాంతినికేతన్ స్కూల్ ప్రాంగణం లో వినాయక నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. కాలనీ వాసులు పెద్ద



సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు,మంగళహారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన గణప తి లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది.పలువురు భక్తులు వేలంలో పాల్గొనగా గోవిందు కిరణ్ రూ.45,001కు లడ్డూను దక్కించుకున్నారు.నిర్వాహకు లు ఆయనను అభినందించారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని స్థానికులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్,కిషన్,నరేందర్,గోవింద్ కిరణ్,సోమనాథ్,వెంకటరెడ్డి,సందీప్, భరత్‌కుమార్,బన్నీ,కమలాకర్,సుజిత్, రామ్ చరణ్, చిన్నారి,హాసిని తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వర్లను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

గుండాల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి) : మహిళా సంఘాలను బలోపేతం చేసి, మహిళలను ఆర్థికంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం గుండాల మండలంలో



మహిళా సంఘాలకు 8 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్ షాపును ఎమ్మెల్యే ప్రారంభించారు. తదనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు. గుండాల మండలం పాచిల్ల గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, సింగిల్ విండో చైర్మన్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా,సర్పంచులు దేవన బోయిన ఐలయ్య, మచ్చ నాగిరెడ్డి, ఎంపీడీవో చండీరాణి మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిల్లాకు మహర్దశ

**రూ.75 లక్షలు మంజూరు.. ఖిల్లా గుట్ట అభివృద్ధికి రూ.5 కోట్లతో పనులు**

**పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో శంకుస్థాపన చేయిస్తాం**

**రోప్‌వే ఏర్పాటుపై ఆలోచన.. ఇండోర్ స్టేడియం పూర్తిచేస్తాం**

**యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు స్పోర్ట్స్ అకాడమీకి ప్రాధాన్యం**

**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా యువ టూరిజం క్లబ్ పోటీల్లో ఎమ్మెల్యే బాలు నాయక్**

దేవరకొండ, సెప్టెంబరు 24, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ ఖిల్లా, ఖిల్లా గుట్టను పర్యాటకంగా




మరింత అభివృద్ధి చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఖిల్లా అభివృద్ధికి ఇప్పటికే రూ.75 లక్షలు మంజూరయ్యాయని, ఖిల్లా గుట్ట సమగ్ర అభివృద్ధి కోసం సుమారు రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును దేవరకొండకు తీసుకొచ్చి రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించనున్నట్లు వెల్లడించారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ మున్సిపల్ (ఖిల్లా) పార్క్‌లో నిర్వహించిన యువ టూరిజం క్లబ్ జిల్లా స్థాయి పోటీలకు ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతానికి చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పరంగా ఎంతో ప్రత్యేకత ఉందన్నారు.

దేవరకొండ ఖిల్లాకు ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ బస్సులపై దేవరకొండ ఖిల్లా, పూర్ణకుంభం గుర్తులు కనిపించేవని తెలిపారు. దేవరకొండ ఖిల్లా ఈ ప్రాంతానికి చారిత్రక ప్రతీకగా నిలిచిందని, దాని వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఖిల్లా గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేయడంతో పాటు సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

దేవరకొండ ఖిల్లాకు వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా రోప్‌వే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.

రోప్‌వే ఏర్పాటుతో ఖిల్లా ప్రాంతానికి మరింత పర్యాటక ఆకర్షణ పెరుగుతుందని, స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

దేవరకొండ నియోజకవర్గ యువతలో క్రీడా ప్రతిభకు కొదవలేదని ఎమ్మెల్యే అన్నారు. యువత తమ ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో చాటుకునేలా క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్పోర్ట్స్ అకాడమీకి అనుగుణంగా ఇండోర్ స్టేడియాన్ని పూర్తిచేస్తామని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న యువతకు శిక్షణ, అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తామని



చెప్పారు.

డిండి మండల కేంద్రానికి చెందిన నారిమళ్ల ప్రవళిక అంతర్జాతీయ క్రీడా వేదికపై ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం దేవరకొండ నియోజకవర్గానికి గర్వకారణమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ, వసతులు కల్పిస్తే మరెంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు.

విద్యార్థులు, యువతకు పర్యాటక రంగంపై అవగాహన కల్పించడంతో పాటు తమ ప్రాంతంలోని చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి సంపదను ప్రపంచానికి పరిచయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సోషల్ మీడియా వంటి ఆధునిక వేదికలను ఉపయోగించుకుని దేవరకొండ ఖిల్లా విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. యువ టూరిజం క్లబ్‌ల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు స్థానిక చరిత్ర, కళలు, సంస్కృతి, వారసత్వ సంపదపై అవగాహన కల్పించవచ్చన్నారు.

దేవరకొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా పాతబజారు ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు కార్యాలయాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు.

కొండమల్లేపల్లిలో మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరైందని, దాని ఏర్పాటును పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు రవాణా సంబంధిత సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

దేవరకొండ ఖిల్లా, ఖిల్లా గుట్టను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. స్థానిక కళలు, హస్తకళలు, ఆహార ఉత్పత్తులు, చిన్న వ్యాపారాలకు కూడా పర్యాటక రంగం ద్వారా ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులతో పాటు మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, హనుమంతు వెంకటేష్ గౌడ్, మహమ్మద్ రైస్, కౌన్సిలర్లు, మారుపాకుల సురేష్ గౌడ్, లోకసాని శ్రీధర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, ఉమేర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యాశాఖ అధికారులు, యువ టూరిజం క్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జై లహుజీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

• భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు • పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు



**డోంగ్లీ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి డోంగ్లీ మండలంలోని లింబూర్ గ్రామంలో జై లహుజీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా గణనాథుడిని ప్రతిష్ఠించిన నాటి నుంచి వానర సేన కమిటీ సభ్యులు, యువత ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉత్సవాలను కొనసాగించారు. ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే వినాయక మండపం వద్ద భక్తుల సందడి నెలకొంది. జై లహుజీ కమిటీ సభ్యులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళహారతి సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువత, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జై లహుజీ కమిటీ సభ్యులు గౌలే చందు,గౌలే యాదవ్, మాట్లాడుతూ... వినాయకుడిని ప్రతిష్ఠించిన నాటి నుంచి ప్రజల సహకారంతో ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాల్లో పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం ద్వారా భక్తి భావంతో పాటు సేవా స్ఫూర్తి పెంపొందుతుందని పేర్కొన్నారు.

**గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా ఉత్సవాలు**

వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా చేస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. యువత ముందుండి ఉత్సవాలను నిర్వహించడం,. భక్తి, సేవ, సామాజిక ఐక్యతను చాటే విధంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా గ్రామంలో పరస్పర సహకారం, సోదరభావం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

**నిర్వాహకులను అభినందించిన గ్రామ ప్రజలు**

అన్నదాన కార్యక్రమానికి హాజరైన గ్రామ ప్రజలు జై లహుజీ కమిటీ సభ్యులను అభినందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ గ్రామ ప్రజలందరినీ భాగస్వాములను చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా జై లహుజీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జై లహుజీ కమిటీ సభ్యులు,యువత, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

### లింగంపేట మండలంలో వరి ధాన్యం
## నిల్వ ఉంచిన పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 24** లింగంపేట మండలంలోని వరి ధాన్యం నిల్వ ఉంచిన తాత్కాలిక కేంద్రంగా వినియోగించనున్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్ ను మరియు గోదాములను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు ధాన్యం నిల్వ ఉంచిన స్థలాలను రహదారి సౌకర్యాలను లోడింగ్,అన్ లోడింగ్, వెంటిలేషన్, తదితర అంశాలను పరిశీలించారు రైతులకు ఇబ్బంది లేకుండా రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ ఉంచే గోదాములు ఫంక్షన్ హాల్ ల సామర్థ్యాన్ని ముందుగానే సమకూర్చాలని అధికారులు ఆదేశించారు.



## ఇందల్వాయి పీఏసీఎస్‌లో ప్రత్యేక మహాజనసభ

**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 24:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ అధ్యక్షతన ప్రత్యేక మహాజనసభ నిర్వహించారు. 2026 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 24 వరకు సంఘంలో జరిగిన లావాదేవీలు, ఖర్చులు, జమలు తదితర అంశాలపై సభలో చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు యూరియా బుకింగ్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే రెండుసార్లు యూరియా బుక్ చేసుకున్న వారికి మరోసారి బుకింగ్ కావడం లేదని చైర్మన్ గోవర్ధన్ తెలిపారు. యూరియా సరఫరాకు సంబంధించిన సమస్యలను కూడా కొందరు రైతులు సభ దృష్టికి తీసుకురాగా, దీనిపై త్వరలో సమాధానం ఇస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. సహకార సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు, సహకార శాఖ అధికారులు, జిల్లా అధికారులు, సీఈఓ, జనరల్ మేనేజర్, ఎన్డీసీసీ బ్యాంకు



అధికారులకు చైర్మన్ గోవర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులకు వ్యవసాయ రుణాలను సకాలంలో అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులను అభినందించారు. అలాగే సంఘానికి ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేస్తున్న మార్క్‌ఫెడ్, తెలంగాణ సీడ్స్, ఓంకార్, దాస్, శ్రీలక్ష్మి ట్రేడర్స్ తదితర సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులకు అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరుస్తూ, సంఘ



వ్యాపార అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మహాజనసభకు హాజరై వివిధ అంశాలను చర్చించి, భవిష్యత్ కార్యక్రమాలకు ఆమోదం తెలిపి సభను విజయవంతం చేసిన సంఘ సభ్యులందరికీ చైర్మన్ గోవర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారుతి, డైరెక్టర్లు నామాల గంగారం, రాములు, సొసైటీ సిబ్బంది సీఈఓ పాల్గొన్నారు

## ఇందల్వాయి మండలంలో ఎమ్మెల్యే పరామర్శలు

• పలు కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 24** ఇందల్వాయి మండల కేంద్రంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి గురువారం ఇందల్వాయి మండలంలో విస్తృతంగా పర్యటించారు. వివిధ కారణాలతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని జికె తాండా గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్ కు ఇటీవల మాతృవియోగం కలుగగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం దేవి తాండా గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన దేగావత్ చరణ్ అనే యువకుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబానికి భరోసా కల్పించి ధైర్యం కల్పించారు. అనంతరం చంద్రయాన్పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ॥శే మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అటు సర్పంచ్ రఘు కు ఇటీవల మాతృవియోగం కలుగుగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన ఉప





సర్పంచ్ సంజయ్ గౌడ్ మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. అనంతరం సమియ నాయక్ తాండాలో కీ॥శే. పీరియా నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఇందల్వాయి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు బైరి రవి కి ఇటీవల పితృవియోగం కలుగుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కమ్మరి గంగారాం ఇటీవల బైకు స్లిప్పయి పడి తన వెన్ను ఎముకలు టార్చర్ కావడంతో అనారోగ్యంతో ఉన్న కమ్మరి గంగారంలో పరామర్శించారు అనంతరం తుమ్మల గంగవ్వ భర్త రాజయ్య ఇటీవల క్యాన్సర్ డిమార్ట్ తో చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ



చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కిషన్, నాయకులు పొలసాని శ్రీనివాస్, నవీన్ గౌడ్, సుదర్శన్, ఎల్ఐసీ గంగాధర్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు అంబర్ సింగ్, గోవర్ధన్, నాయకులు ఉమ్మాజి నరేష్, ఆయా గ్రామాల సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





### మారేపల్లిలో పోలింగ్ కేంద్రాలను
## తనిఖీ చేసిన తహసీల్దార్ అశోక్

• ఎస్ఐఆర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో పరిశీలన



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామంలోని 254, 256, 257 పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ అశోక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ప్రక్రియను పరిశీలించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓటర్ల వివరాల పరిశీలన, జాబితాలో ఉన్న వివరాల సక్రమత, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా తీసుకుంటున్న చర్యలను తహసీల్దార్ అశోక్ పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడడంతో పాటు, ఓటర్ల వివరాల్లో ఏవైనా మార్పులు లేదా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

## దౌల్తాబద్‌లో జర్నలిస్ట్ కొప్పు నర్సింలుకు 10 వ వర్ధంతి



**హత్నూర 24 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)** సామాజిక,తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, అలుపెరుగని అక్షర యోధులు దివంగత సీనియర్ జర్నలిస్టు కామ్రేడ్ కొప్పు నర్సింలు 10వ వర్ధంతి సందర్భంగా మండలంలోని దౌల్తాబాద్ లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సలహా దారులు, సీనియర్ జర్నలిస్ట్ మీనంపల్లి కిషన్ రావు మాట్లాడుతూ పదేళ్ల అనారోగ్య కారణంగా మరణించిన కామ్రేడ్ కొప్పు నర్సింలు,గత నలభై ఏళ్ల క్రితం మారుమూల గ్రామాల్లో అణగారిన వర్గాల శ్రేయస్సుకు పాటు పడుతూ సామాజిక న్యాయమే తన ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. గ్రామాల్లో పెత్తందారులు సామాన్యుల పట్ల అనుసరించే దుర్మార్గ పోకడలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ తన కలం ద్వారా పతాక శీర్షికన కథనాలు రాసిన ఘనత ఆయనదే నన్నారు. పేద ప్రజలకు సామాజిక సేవలను అందిస్తూనే పాలనా యంత్రాలతో తత్సంబంధాలు నెరపిన అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కూడా రాత్రనక పగలనక పోరాడుతూ 2001లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప మెజారిటీతో జడ్పీటీసీ గా ఓడిపోయినా తెలంగాణ సాధనకై తీవ్రంగా కృషి చేశారన్నారు. జర్నలిజంలో ఆయన చూపిన బాటను ప్రతి ఒక్కరూ అనుసరిస్తూనే,వారి కుటుంబానికి ఏళ్ల వేళలా చేదోడు వాదోడుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వీరేశం,పటేల్ పోఛగౌడ్,జైన సత్యం, బడంపేట రామస్వామి, మహమ్మద్ కరీం, రావులకోరి వెంకటేష్, మహమ్మద్ దస్తగిరి, బల్గురి బిక్షపతి, జక్కుల శ్రీనివాస్, నాయికోటి ప్రభాకర్, కొమురగళ్ళ నాగేష్, పరమేశుల కిష్టయ్య, మహమ్మద్ జావేద్, మహమ్మద్ అబ్దుల్లా, మహిపాల్, సామాజిక నాయకులు నాగులపల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

• బాధితులకు పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలి: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**-జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి పోలీసు, రెవెన్యూ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి సంక్షేమ శాఖలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, రోస్టర్ పాయింట్ల అమలు,





బ్యాక్‌లాగ్ ఖాళీలు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసుల పరిష్కారంపై కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్రాసిటీ కేసుల దర్యాప్తు, విచారణలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. సిద్దిపేటలో మొబైల్ కోర్టు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణకు సూచించారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి కోటా మేరకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వారికి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలకు అధికారులు, ప్రజలు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని, ఇతర అవసరాలకు మళ్లించరాదని చైర్మన్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలులో అధికారులు జాప్యం లేదా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, యూనిఫామ్స్, పుస్తకాలు, మౌలిక వసతులు, స్కాలర్‌షిప్‌లు, వసతి గృహాల మరమ్మతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న రైతు భరోసా, రైతు బీమా, పారిశుద్ధ్య కార్మికులకు కల్పిస్తున్న సదుపాయాలపై ఆరా తీశారు. అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను శాఖల వారీగా అడిగి





తెలుసుకున్న చైర్మన్, బ్యాక్‌లాగ్ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలను పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లాలో శాశ్వత అంగన్‌వాడీ భవనాలు లేని కేంద్రాలకు స్థలాలను గుర్తించి, భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, భూ సేకరణలో అసైన్డ్ భూములు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా పరిధిలో పరిష్కరించగలిగిన సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని, కమిషన్ చైర్మన్ సూచనలు, సలహాలను అమలు చేస్తామని తెలిపారు. జిల్లాలో అట్రాసిటీ కేసుల్లో 109 మంది బాధితులకు జనవరి 2026 నుంచి ఆగస్టు 31 వరకు రూ. 1.70 కోట్ల పరిహారం అందించామని తెలిపారు. వీరిలో 88 మంది ఎస్సీలు, 21 మంది ఎస్టీలు ఉన్నారని వివరించారు. మరో 119 పెండింగ్ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం చెల్లించేందుకు అవసరమైన రూ. 1.82 కోట్ల నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను కమిషన్ చైర్మన్‌కు వివరించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోపు చార్జిషీట్లు దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్సీ, ఎస్టీల నుంచి వివిధ సమస్యలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య వినతులను స్వీకరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యకరమైన జీవనం

• ఎన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్ గౌడ్




**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్24 (ప్రజాజ్యోతి):-** ప్రతి సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చని ఎన్సాన్ పల్లి గ్రామ సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్ గౌడ్ అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించిన పోషణ అవగాహన కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోషకాహార లోపం లేకుండా ప్రతి కుటుంబంలో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. "పోషకాహారం తీసుకుందాం -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు సిబ్బంది, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బెండ పంటలో చీడపీడల నియంత్రణకు స్టిక్కీ ట్రాప్స్

– రైతులకు వినియోగ విధానంపై అవగాహన



**జగదేవ్ పూర్, సెప్టెంబర్24 (ప్రజా జ్యోతి):** బెండ పంటలో చీడపీడలను నియంత్రించేందుకు స్టిక్కీ ట్రాప్స్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ పద్ధతి ప్రదర్శన నిర్వహించారు. గురువారం రైతు జొన్న అరవిందర్ రెడ్డి పొలంలో సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు అక్షయ, నాగపూజిత, మహేశ్వరి, మానస, మౌనిషాఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెండ పంటను ఆశించే తెల్లదోమ, త్రిప్స్ వంటి రసచూషక పురుగులను పర్యవేక్షించడంతో పాటు వాటి ఉధృతిని నియంత్రించడంలో స్టిక్కీ ట్రాప్స్ ఉపయోగపడే విధానాన్ని విద్యార్థులు రైతుకు వివరించారు. ట్రాప్స్‌ను పొలంలో సరైన ఎత్తులో ఏర్పాటు చేసే విధానాన్ని ప్రాయోగికంగా చూపించారు. సమగ్ర సస్యరక్షణలో భాగంగా స్టిక్కీ ట్రాప్స్‌ను వినియోగించడం ద్వారా పురుగుల ఉధృతిని ఎప్పటికప్పుడు గుర్తించి, తగిన నియంత్రణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రైతు జొన్న అరవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** వినాయక నవరాత్రుల సందర్భంగా దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో వివేకానంద యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొర్రోళ్ల స్వామి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నాయకులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వినాయకుడి కృపతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా స్వామి, ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్,వివేకానంద యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా విధానాలపై ఉద్యమిస్తాం

• ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**చేర్యాల, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా 5వ మహాసభలు గురువారం చేర్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మహాసభల సందర్భంగా పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాసవి గార్డెన్‌లో ఏఐఎస్ఎఫ్ జెండాను జిల్లా నిర్మాణ బాధ్యులు మంద పవన్ ఆవిష్కరించి మహాసభలను




ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యారంగ పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతోందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సౌకర్యాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లా నిర్మాణ బాధ్యులు మంద పవన్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నాయకులు బట్టు దయానంద రెడ్డి, స్వర్గం రాజేశం, నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంగెం మధు, కార్యదర్శి జేరిపోతుల జనార్దన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, సహాయ కార్యదర్శులు వేల్పుల ప్రసన్న కుమార్, చిట్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి

• మాల విద్యార్థి గర్జన కరపత్రం ఆవిష్కరణ

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి):** రోస్టర్ విధానం వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మిరుదొడ్డిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులు మాల విద్యార్థి గర్జన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. అక్టోబర్ 10వ తేదీన హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాల విద్యార్థి గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోస్టర్ విధానం వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాలు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం చేపడుతున్న మాల విద్యార్థి గర్జనకు విద్యార్థులు, యువత, మాల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోస్టర్ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, జనరల్ సెక్రటరీ రాజు, ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్, జిల్లా సభ్యుడు శేఖర్, మిరుదొడ్డి మాల మహానాడు నాయకులు మంకయ్య, మల్లయ్య, స్వామి, నర్సింలు, రోశయ్య, కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోషణ మాసోత్సవాలు

• గర్భిణీలకు పోషకాహారం అందించాలి

• 20 వ వార్డు కౌన్సిలర్ ఐరని అఖిల సాయి తేజ గౌడ్




**దుబ్బాక, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని 20వ వార్డు కౌన్సిలర్ ఇరెణి అఖిల- సాయి తేజ గౌడ్ అన్నారు. పోషణ మాసోత్సవాలలో భాగంగా గురువారం నాడు స్థానిక 20 వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, గర్భిణీలచే పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా




పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంలోని అసమతుల్యత తొలగి శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. శరీరానికి అవసరమైన పోషకాలను నిత్యం అందించడం ద్వారా ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుమతి ఆయా వర్కర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే

• రక్తదాన శిబిరం, నినాద రచన పోటీల నిర్వహణ



**ములుగు,సెప్టెంబర్24 (ప్రజాజ్యోతి)** ఎన్ఎస్ఎస్ డే ను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో గల అటవీ కళాశాల,పరిశోధన సంస్థలో హైదరాబాద్కు చెందిన పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం అటవీ కళాశాలలో నిర్వహించారు. యువతలో సామాజిక బాధ్యత,సేవా భావాన్ని పెంపొందించడంతో పాటు రక్త దానం పై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా






నిర్వహించగా 40 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్తదానం చేసినట్లు కళాశాల టీం ప్రవీణ తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరం, ప్రాణాలను కాపాడే అంశాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనిధి, ఫిజికల్ డైరెక్టర్ ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపన డాక్టర్ మరియు సీఈవో నిహారిక కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో సామాజిక చైతన్యం, సృజనాత్మకతను పెంపొందించే ఆలోచనతో నినాతరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో దేశభక్తి, మహిళా సాధికారత, స్వచ్ఛ భారత్,బాలికల విద్యా, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత, సమాజ సంక్షేమం తదితర అంశాలపై విద్యార్థులు ఆకట్టుకునే నినాదాలను రూపొందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సామాజిక సమస్యలపై అవగాహనతో పాటు, సమాజం పట్ల బాధ్యత ఇతర ఆలోచన విధానాన్ని పెంపొందించారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు సేవా, సామాజిక బాధ్యత, యువత భాగస్వామ్యం అనే ఎన్ఎస్ఎస్ పూర్తిని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా జరిగినట్టు వివరించారు.

# కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మృతి

**చిన్నకోడూరు, సెప్టెంబర్24, (ప్రజాజ్యోతి):-** కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చొప్పదండి విద్యాసాగర్ మృతి పార్టీకి తీరని లోటని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. మండల కేంద్రానికి





చెందిన విద్యాసాగర్ మృతి చెందడంతో భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు. విద్యాసాగర్ పాడే మోసిన అనంతరం పార్టీకి అతను చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సందబోయిన పరశురాం యాదవ్, అల్లీపూర్ ఉపసర్పంచ్ కొలన్‌పాక శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉడుత ప్రశాంత్, నాయకులు ఉడుత జయంత్, గొట్టిపర్తి చంద్, అంతగిరి చంద్రశేఖర్, ఓగులాపూర్ మహేష్,గుండు వెంకట్ తదితరులున్నారు.

# మనోవేదనతో వ్యక్తి ఆత్మహత్య

**సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 24 ,(ప్రజాజ్యోతి):** నారాయణరావుపేట గ్రామంలో అప్పుల భారం, మనోవేదనతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నారాయణరావుపేటకు చెందిన దాసరి గణేష్ (38) దాబాలో వంట మనిషిగా పనిచేసేవాడు. గత రెండు నెలలుగా దాబా మూతపడటంతో ఇంటి వద్దే ఉంటున్నాడు. గత కొంతకాలంగా మద్యం సేవించడంతో పాటు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గణేష్ ఆసుపత్రికి వెళ్లేందుకు నిరాకరిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం భార్య దాసరి పద్మ వేములవాడ రాజరాజేశ్వర ఆలయానికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, ఉదయం 6.45 గంటల సమయంలో గణేష్ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. దీంతో ఆందోళన చెందిన భార్య బంధువు చెగురి నర్సిములుతో కలిసి గ్రామంలో వెతకగా, ఉదయం 11.20 గంటల సమయంలో మైకాలబండల ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో గణేష్ మృతి చెందిన స్థితిలో కనిపించాడు. కుటుంబ సభ్యులు అతడిని సిద్దిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అప్పుల భారం కారణంగా తీవ్ర మనోవేదనకు గురై గణేష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు అతని భార్య పద్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు సిద్దిపేట రూరల్ ఎస్ఐ డి. నవత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ

• బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

• సీపీ రష్మి పెరుమాళ్







**మిరుదొడ్డి, సెప్టెంబర్ 24, (ప్రజాజ్యోతి):** మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌ను గురువారం పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్థానిక సీఐ రాజేష్, ఎస్ఐ సతీష్‌తో పాటు పోలీస్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే బాధితులతో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే స్పందిస్తూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా గణేష్ మండపాల వద్ద, నిమజ్జన మార్గాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం మిరుదొడ్డి మండల కేంద్రంలో సింహ గర్జన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సీపీ రష్మి పెరుమాళ్ సందర్శించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. సీపీ వెంట పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తొగుట మండల కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



Email: ankshathumkunta@gmail.com Mobile: 9493344555

DISTRICT CONGRESS COMMITTEE
SIDDIPET
Dcc Office, Ponnal Road, Siddipet - 502 103.

Thumkunta Anksha Reddy
President

ORDER

The following names are appointed as THOGUTA MANDAL Committee

| S.NO. | DESIGNATION | NAME |
|---|---|---|
| 1 | PRESIDENT | PANDI RAJU |
| 2 | VICE PRESIDENT | MAJJIGA VENKAT REDDY |
| 3 | VICE PRESIDENT | CHIKKUDU MAHESHWARI |
| 4 | GENERAL SECRETARY | KAVANDLA NAVEEN KUMAR |
| 5 | GENERAL SECRETARY | BATTU THIRUMAL |
| 6 | GENERAL SECRETARY | PAILWAN LAVAN KUMAR |
| 7 | GENERAL SECRETARY | MUDIKEA SWAMY |
| 8 | GENERAL SECRETARY | BAYYANNA CHANDU |
| 9 | SECRETARY | MUKKERA KANKAIAH |
| 10 | SECRETARY | ATHMAKURI RAJU |
| 11 | SECRETARY | JIDIPALLY BIKSHAPATHI |
| 12 | SECRETARY | MAKALA DHANUNJAY |
| 13 | SECRETARY | UPPARI SRINIVAS |
| 14 | SECRETARY | VANGALA DINESH REDDY |
| 15 | EXECUTIVE MEMBER | JANAGAMA KAMESH GOUD |
| 16 | EXECUTIVE MEMBER | SHERUPALLY KANKARAJU |
| 17 | EXECUTIVE MEMBER | GOUROLLA YADAIAH |
| 18 | EXECUTIVE MEMBER | JANGAPALLY ANJANEYULU |
| 19 | EXECUTIVE MEMBER | LINGAMPET SWAMY |
| 20 | EXECUTIVE MEMBER | AYYAVARI VINAY |

(T. ANKSHA REDDY)
President, DCC SIDDIPET

**తొగుట, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తొగుట మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తుంకుంట ఆంక్షారెడ్డి ఉత్తర్వులతో తొగుట మండల కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గతంలోనే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పంది రాజు ను ప్రకటించగా గురువారం మండల కార్యవర్గాన్ని ప్రకటించారు. కమిటీల ఉపాధ్యక్షులుగా మజ్జిగ వెంకట్ రెడ్డి బండారుపల్లి, తుక్కాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు మహేశ్వరి, ప్రధాన కార్యదర్శులుగా పెద్దమాసన్ పల్లి గ్రామానికి చెందిన కావండ్ల నవీన్ కుమార్, జప్తిలింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బట్టు తిరుమల్ పైల్వాన్ ఘనపూర్ గ్రామానికి చెందిన లావణ్ కుమార్, కాన్గల్ గ్రామానికి చెందిన ముడికె స్వామి, ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బయ్యన్న చందు కార్యదర్శులు, తొగుట గ్రామానికి చెందిన ముక్కెర కనకయ్య, చందాపూర్ గ్రామానికి చెందిన ఆత్మకూరి రాజు, లింగాపూర్ గ్రామానికి చెందిన జిడిపల్లి భిక్షపతి, లింగంపేట గ్రామానికి చెందిన మంకాల ధనుంజయ్, గుడికందుల గ్రామానికి చెందిన ఉప్పరి శ్రీనివాస్, వరదరాజు పల్లి గ్రామానికి చెందిన, వంగల దినేష్ రెడ్డిలు ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా జనగామ కొమ్మేష్ గౌడ్, శేరుపల్లి కనకరాజు, గౌరొల్ల యాదయ్య, జంగపల్లి అంజనేయులు, స్వామి, అయ్యవారి వినయ్ లను నియమించారు. నూతనంగా నియమితులైన మండల కమిటీ సభ్యులకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

## చోరీకి టార్గెట్.. సూపర్ మార్కెట్..!

- రూ.1.25 లక్షలు ఎత్తుకెళ్లిన దొంగలు
- సీసీ కెమెరాలో కదలికలు.. నమోదు
- యాలాల లక్ష్మీనారాయణపూర్ వద్ద ఘటన






**యాలాల్ సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి** : తాళం వేసి ఉన్న సూపర్ మార్కెట్ను టార్గెట్గా చేసుకుని గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన యాలాల మండలం అగ్గనూర్ రోడ్డు మార్గంలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ఉన్న శ్రీనివాస సూపర్ మార్కెట్లో చోరీ కలకలం రేపింది. గురువారం ఉదయం ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ చోరీలో రూ.1.25 లక్షల నగదు అపహరణకు గురైనట్లు యజమాని తెలిపారు. సూపర్ మార్కెట్లోకి దొంగలు చొరబడిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఫుటేజీని సేకరించారు. కేసు నమోదు చేసి సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఇదే లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో రెండు నెలల క్రితం కూడా చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. తాజాగా మరోసారి ఘటన చోటుచేసుకోవడంతో వ్యాపారులు, స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని పోలీసులను కోరుతున్నారు. మరోవైపు సూపర్ మార్కెట్ చోరీ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే దొంగలు పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పరిగి కొత్తచెరువు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

- ముకుంద్ నాగేశ్వర్ - చెరువు భూముల్లో లేఔట్లకు అనుమతులిచ్చిన వారిపై చర్యలు తీసుకుని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలి
- ఎన్నికల హామీలను అమలు చేసి మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని డిమాండ్



**పరిగి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని కొత్తచెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని తెలంగాణ ఉద్యమకారులు, బీజేపీ నాయకులు ముకుంద్ నాగేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పరిగి కొత్తచెరువు విషయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను స్థానిక ప్రజాప్రతినిధులు అమలు చేయాలని అన్నారు. సుమారు 28 ఎకరాలకు పైగా ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధి ఉన్న చెరువులో కేవలం కొంత ప్రాంతంలో మాత్రమే మట్టిని తొలగించి, చెక్‌డ్యామ్ నిర్మించి చెరువును పునరుద్ధరించామని ప్రకటించడం సరైన అభివృద్ధిగా భావించలేమని వ్యాఖ్యానించారు.

వర్షాల సమయంలో కొద్దిపాటి ప్రాంతంలో నీరు నిల్వ చెక్‌డ్యామ్ పైనుంచి ప్రవహించడాన్ని చెరువు పూర్తిస్థాయి పునరుద్ధరణగా చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు కూడా ఇదే తరహాలో జరుగుతున్నాయా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

కొత్తచెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి, ఎల్లప్పుడూ నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు బోటింగ్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే రాబోయే సంవత్సరాల నుంచి పరిగి పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమాలను కొత్తచెరువులో నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో లే-అవుట్‌లకు అనుమతులు ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రస్తుతం ఇల్లు నిర్మించుకోలేక, విక్రయించలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములు కేటాయించడం ద్వారా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్తచెరువు అభివృద్ధి అంశాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుని నీటిపారుదల, రెవెన్యూ శాఖలతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, చెరువును పర్యావరణ, పర్యాటక మరియు ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ముకుంద్ నాగేశ్వర్ కోరారు.

## పెంజర్లలో గ్యాస్ పైప్‌లైన్‌కు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని డిమాండ్

- గ్రామస్తుల అభ్యంతరం గ్రామం మధ్య నుంచి పైప్‌లైన్ వెయ్యొద్దు
- పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి



**కొత్తూరు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** పెంజర్లలో గ్యాస్ పైప్‌లైన్ కు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామం మధ్య నుంచి గ్యాస్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయడంపై పెంజర్ల వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి వెలుపలగా, హైటెన్షన్ విద్యుత్ వైర్ల కిందుగా పైప్‌లైన్‌ను తీసుకెళ్లాలని గ్రామస్తులు కోరుతున్నారని ఆయన అన్నారు.వార్డ్ సభ్యులు,గ్రామస్తుల అభ్యంతరాలను పట్టించుకోకుండా గ్రామం మధ్య నుంచే గ్యాస్ పైప్‌లైన్ వేయించేందుకు సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పట్టుదలగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు."గ్రామ సర్పంచ్‌గా తాను చెప్పిందే నడుస్తుందని,ఎవరు వ్యతిరేకించినా గ్రామం మధ్య నుంచే పైప్‌లైన్ వేయిస్తానని" సర్పంచ్ చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.గ్యాస్ పైప్‌లైన్ వల్ల భద్రతపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, భవిష్యత్‌లో ఇబ్బందులు ఏర్పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ అంశంపై గ్రామవాసులు ఉప సర్పంచ్ శంతన్ రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలను తెలియజేసిన గ్రామస్తులను పోలీసు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు.గ్రామస్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని,సంబంధిత అధికారులు స్థల పరిశీలన చేసి,ప్రజలకు ఇబ్బంది కలగని ప్రత్యామ్నాయ మార్గాన్ని నిర్ణయించాలని పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి కోరారు.

## ప్రజలందరిపై వినాయకుని ఆశీస్సులు ఉండాలి..!

వేలం పాటలో లడ్డు దక్కించుకున్న శమంత రవీందర్ గౌడ్



**నందిగామ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో వినాయకుని వద్ద లడ్డు వేలం పాట జరిగింది. భక్తులు నినాదాల మధ్య సీనియర్ నాయకులు నవపేట శమంత రవీందర్ గౌడ్ వేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని అన్నారు. తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథునికి లడ్డు రక్షించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు కోసం రాష్ట్ర సమాచార కమిషన్ తలుపుతట్టిన హక్కుల కార్యకర్త

**ఆర్‌టీఐ దరఖాస్తులపై స్పందన లేకపోవడంతో 20 రెండవ అప్పీలు దాఖలు**




**పరిగి/హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం--2005 (ఆర్‌టీఐ) కింద దాఖలు చేసిన దరఖాస్తులకు సకాలంలో సమాచారం అందకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించినట్లు సేవా రత్న అవార్డు గ్రహీత, హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్‌ఆర్‌పీఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని తెలిపారు.

జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖలకు సమాచార హక్కు చట్టం సెక్షన్ 6(1) కింద వివిధ అంశాలపై సమాచార దరఖాస్తులు సమర్పించామని, అయితే అనేక సందర్భాల్లో సంబంధిత అధికారులు చట్టం నిర్దేశించిన గడువులో పూర్తి సమాచారం అందించలేదని ఆయన పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో అసంపూర్ణ సమాచారం మాత్రమే అందించగా, మరికొన్ని సందర్భాల్లో ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు.

సమాచారం అందకపోవడంతో చట్టంలోని సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీలు (ఫస్ట్ అప్పీల్స్) దాఖలు చేసినప్పటికీ, సంబంధిత ఫస్ట్ అప్పిలేట్ అథారిటీలు తమను విచారణకు పిలవలేదని, అప్పీళ్లను నిర్ణీత సమయంలో పరిష్కరించలేదని హుస్సైని ఆరోపించారు. చట్టం ప్రకారం మొదటి అప్పీలను సాధారణంగా 30 రోజుల్లో, ప్రత్యేక పరిస్థితుల్లో గరిష్ఠంగా 45 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు.

ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 24న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌లో సెక్షన్ 19(3) కింద మొత్తం 20 రెండవ అప్పీలు దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రతి కేసులో తమకు విచారణ అవకాశం కల్పించాలని, సంబంధిత ప్రజా సమాచార అధికారుల (పిఐఓలు), అప్పిలేట్ అధికారుల (ఎఫ్ఏఏలు) నుంచి వివరణ తీసుకోవాలని, కోరిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అందించేలా ఆదేశాలు జారీ చేయాలని కమిషన్‌ను కోరినట్లు వెల్లడించారు.

అలాగే సమాచారం ఇవ్వడంలో ఆలస్యం, అనవసర నిరాకరణ లేదా నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే ఆర్‌టీఐ చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం సంబంధిత అధికారులపై జరిమానా విధించాలని, అవసరమైతే సెక్షన్ 20(2) కింద శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ శాఖలు చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం స్వయంగా ప్రకటించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, ఆర్‌టీఐ దరఖాస్తులు, అప్పీలను నిర్ణీత గడువులో పరిష్కరించి పారదర్శక పరిపాలనకు కట్టుబడి ఉండాలని హుస్సైని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ప్రజలకు కల్పించిన కీలకమైన చట్టబద్ధ హక్కు. సమాచారం కోరినప్పుడు నిర్ణీత సమయంలో సమాధానం ఇవ్వడం అధికారుల బాధ్యత. సమాచారం అందకపోతే ప్రజలు చట్టబద్ధంగా అప్పీళ్ల ప్రక్రియను వినియోగించుకోవచ్చు. అందులో భాగంగానే రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించాం" అని తెలిపారు.

# పోట్లి మహారాజ్ దేవాలయం ముందు డివైడర్‌పై విద్యుత్తు నియంత్రణకు ఏర్పాట్లు



- విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు
- స్పందించిన అధికారులు
- నియంత్రణ ఏర్పాటును విరమించుకున్న నిర్వాహకులు
- ప్రజల పక్షాన పోరాడుతాం బిజెపి ఫ్లోర్ లీడర్ మల్లేశం



**తాండూరు సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం రైల్వే స్టేషన్ మార్గంలోని శ్రీ పోట్లి మహారాజు దేవాలయం ముందు గల రోడ్డు డివైడర్‌లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ (నియంత్రణ యూనిట్)ను ఏర్పాటు చేసేందుకు అక్కడి నిర్వహకులు చేసిన ప్రయత్నాన్ని బిజెపి నాయకులు అడ్డుకున్నారు. డివైడర్ పైన విద్యుత్ నియంత్రణ ఏర్పాటుతో రాకపోకలకు ఇబ్బంది కావడమే కాకుండా వాహనాలకు తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో ఇక్కడ ఏర్పాటు చేయడం సబబు కాదని స్పందించిన బిజెపి ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం విద్యుత్ శాఖ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆయా శాఖల అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి విద్యుత్ నియంత్రణ కోసం ఏర్పాటుచేసిన పిల్లర్ ప్లానింగ్‌ను అడ్డుకున్నారు. స్వయంగా విద్యుత్ శాఖ అధికారులు రంగంలోకి దిగి దానిని తొలగించి గోతిని మూసివేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా ఏర్పాటు చేయనున్న ఏ విధమైన దానినైనా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.

కళ్ళ ముందు జరుగుతున్న ఆ వ్యతిరేక విధానాన్ని అడ్డుకోవడంతోనే ముందు జరగబోయే ప్రమాదాన్ని నివారించగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్ళ ముందు జరిగే అక్రమాలను నియంత్రించలేరా





- తాండూరు పోట్లి మహారాజ్ దేవాలయ కాంప్లెక్స్ నిర్మాణంలో ఎవరి హస్తం?
- రూ.కోట్లలో అక్రమాలకు ఎవరు బాధ్యులు
- దేవదాయ శాఖ ఏం చేస్తుంది!
- కెవిపిఎస్ నాయకుడు ఉప్పలి మాల్కయ్య

**తాండూరు సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీ సద్గురు పోట్లి మహారాజ్ దేవాదాయం ప్రాంగణంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ విషయంలో కోట్ల రూపాయల అక్రమాలు జరుగుతున్నాయని వస్తున్న ఆరోపణలపై దేవాదాయ శాఖ అధికారులతో పాటు, మున్సిపల్ శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని కెవిపిఎస్ నాయకులు జిల్లా కార్యదర్శి ఉప్పరి ఉప్పలి మల్కయ్య ప్రశ్నించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సద్గురు పోట్లి మహారాజ్ దేవాలయ ఆస్తులు అక్రమార్కుల చేతి లోకి మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేవదాస్ శాఖ పరిధిలోకి వచ్చే ఈ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు దుకాణ సముదాయాల కేటాయింపు బహిరంగంగా జరగాల్సి ఉంది. కానీ లోలోపల ఒప్పందల ప్రకారం కోట్లాది రూపాయల డబ్బులు కాజేసేందుకు చేతులు మారి దేవాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా కార్యచరణ చేస్తున్నారా పట్టించుకోరా అంటూ గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా కూడా దేవాదాయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తీవ్ర విచారకరమని చెప్పున్నారు. దేవాదాయాశాఖ ఆస్తులను లోపకారి ఒప్పందంతో కట్టబెడితే తరతరాలకు వారే ఉండేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కనిపిస్తుందని గుర్తు చేశారు. దేవదాయ శాఖకు చెందిన ఆస్తుల విషయంలో ఇలాంటి వ్యవహారం జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని భక్తులు,స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సుమారు 125 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దేవాలయ భూములను,ఆస్తులను దేవాదాయ శాఖ నిర్లక్ష్యం చేస్తూ,అధికార పార్టీ నాయకులకు ఇష్టారాజ్యంగా ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. మున్సిపల్ శాఖ నుండి అనుమతులు పొంది బహిరంగ వేలంపాట ద్వారా దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం దుకాణ సముదాయాలను వ్యాపారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# శంషాబాద్ డివిజన్ ఏకే టౌన్షిప్‌లో ఘనంగా గణేష్ నిమర్జనం వేడుకలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** గ్రేటర్ హైదరాబాద్ పరిధి లోని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ డివిజన్ లోని ఏకే టౌన్షిప్‌లో బుధవారం రాత్రి జరిగిన గణేష్ నిమజ్జన వేడుకలు మత సామరస్యానికి అద్దం పట్టాయి.

**అబ్దుల్ కలాం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు :** కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలం పాట అట్టహాసంగా సాగింది. ఈ వేలం పాటలో ముస్లిం సోదరులు కూడా పాల్గొని అందర్నీ ఆకర్షించారు. కుల



- గణనాథుని లడ్డు వేలం పాట
- కులమతాలకతీతంగా అద్దువేలం పాటలో పాల్గొన్న ముస్లిం సోదరులు
- 6.03 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న షేక్ బాషా

మతాలకతీతంగా జరిగిన ఈ వేలంలో స్థానికంగా నివసించే షేక్ బాషా రూ. 6 లక్షల 3 వేలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. లడ్డూ కైవసం చేసుకున్న షేక్ బాషాను అబ్దుల్ కలాం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి లడ్డూను అందజేశారు. అనంతరం షేక్ బాషా లడ్డూను బ్యాండ్ భజంత్రీతో ఊరేగింపుగా తన నివాసానికి తీసుకెళ్లారు. హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ ఘటనపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## నగరంలో ఆల్‌పెట్స్ రెండో పశువైద్య క్లినిక్ ప్రారంభం




**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** నగరంలోని నల్లగండ్లలో ఆల్‌పెట్స్ క్లినిక్ తన రెండో పశువైద్య కేంద్రాన్ని ప్రముఖ నటుడు సుశాంత్ ఎ చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఆల్‌పెట్స్ వ్యవస్థాపకురాలు, సీఈఓ డాక్టర్ జస్లీన్ కౌర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సహ-వ్యవస్థాపకులు ఎ.అరుణ్ కుమార్, ఎం.తిరుమలై తోకలసి వారు మాట్లాడుతూ ఈ కేంద్రంలో సంప్రదింపులు, టీకాలు, రోగ నిర్ధారణ, చికిత్స, శస్త్రచికిత్స, ఫార్మసీ, అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇప్పటికే 15 వేల మందికి పైగా పెంపుడు జంతువుల యజమానులకు సేవలందించిన ఆల్‌పెట్స్, రాబోయే 12 నెలల్లో దక్షిణ భారత దేశంలో మరో 10 క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా బహుళ-నగర పశువైద్య ఆరోగ్య సంరక్షణ నెట్‌వర్క్‌ను నిర్మించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు.

## పట్నంలో నెరవేరనున్న మినీస్టేడియం కల...

- రెవెన్యూ అధికారులతో కలిసి స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే...
- గురుకుల విద్యాపీట్ వద్ద ఆరున్నర ఎకరాల్లో ప్రతిపాదనలు...
- విద్యార్థుల విజ్ఞాపనతో తక్షణమే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశాలు...
- జోనల్‌స్థాయి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే..



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మినీస్టేడియం ఏర్పాటు దశాబ్దాల కల ఎట్టకేలకు తీరనుంది. ఈ మేరకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్వయంగా రంగంలోకి దిగి స్థల పరిశీలన చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీట్లో నిర్వహిస్తున్న జోనల్‌స్థాయి క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి హాజరైన ఆయనకు... వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు క్రీడామైదానం అంశమై విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే... ఆర్డీవో వై శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అధికారులను అక్కడికి పిలిపించారు. కార్యక్రమం అనంతరం, గురుకుల విద్యాపీట్ పక్కనున్న సర్వేనంబర్ 320లో గల స్థలాన్ని, స్థానిక కౌన్సిలర్లతో కలిసి, ఎమ్మెల్యే పరిశీలించారు. ఆరున్నర ఎకరాలు స్టేడియంకు కేటాయింపు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆర్డీవోకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మినీస్టేడియం ఏర్పాటు చేసే బాధ్యత తనదని విద్యార్థులకు ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు.

## చిల్కానగర్‌లో మంచినీళ్ల పైప్ లైన్ కొరకు నిధులు కేటాయించండి

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి :** చిల్కానగర్ డివిజన్లోని నవోదయ కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న వీధిలో సీవరేజ్ పైప్ లైన్ పనులు పూర్తయిన వీధిలో వెంటనే మంచినీళ్ల పైప్ లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించమని చిల్కానగర్ డివిజన్లోని నవోదయ కాలనీ బస్తీ వాసుల తో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కు వారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిలుక నగర్ నవోదయ కాలనీలో కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న వీధిలో సీవరేజ్ పైప్ లైన్ పనులు పూర్తయిన విషయాన్ని వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కు తెలుపుతూ వాటర్ పైపుల నిర్మాణం కొరకు వెంటనే నిధులు కేటాయించా లని నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. వెంటనే స్పందించిన జిఎం సంతోష్ వీలైనంత త్వరలో పైప్ లైన్ సాంక్షన్ కి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో నవోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బాలేందర్, బాల మల్లేష్, నరేష్, రాజ్ కుమార్, రాధాకృష్ణ ,సాయి, బళ్ళు, దుర్గాప్రసాద్, మొదలగు వారు పాల్గొన్నారు.శ్రీ



## బీర్‌పూర్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**విద్యార్థినులతో ముఖాముఖి; విద్యాబోధన, భోజన వసతులపై ఆరా**

**మెరుగైన వసతుల కోసం ప్రత్యామ్నాయ భవన పరిశీలనకు ఆదేశం**

బీర్ పూర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం బీర్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, హాస్టల్ వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.





విద్యార్థినులతో మాట్లాడి మెనూ ప్రకారం అందుతున్న భోజనం, విద్యా ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుత భవనంలో ఉన్న అసౌకర్యాల దృష్ట్యా, విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతిపాదిత ఎంపీపీఎస్ డీపీఈపీ పాఠశాల భవనాన్ని పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆయన ఆదేశాల మేరకు స్థానిక ఆర్‌డిఓ ప్రత్యామ్నాయ భవనాన్ని, అక్కడ ఉన్న వసతులను క్షుణ్ణంగా పరిశీలించి, కేజీబీవీ మార్పిడిపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. మెరుగైన ఫలితాల సాధనకై ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ, కేజీబీవీ ప్రత్యేక అధికారి రజిత, సత్యనారాయణ, తహశీల్దార్ సుజాత, ఎంఈఓ నాగభూషణం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### చిన్న కొల్వాయిలో ఘనంగా 'పోషణ్ మాసం' వేడుకలు

బీర్ పూర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి): బీర్‌పూర్ మండలం చిన్న కొల్వాయి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ్





మాసం' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్. సువర్ణ ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారమే ప్రాణాధారమని పేర్కొన్నారు. పిల్లలకు ప్రతిరోజూ ప్రోటీన్లు, విటమిన్లు సమృద్ధిగా లభించే ఆకుకూరలు, పప్పులు, సీజనల్ పండ్లతో పాటు 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలకు క్రమం తప్పకుండా బాలామృతం తినిపించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేసి, అనంతరం పోషకాహార ప్రాధాన్యతపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ బి. గంగవ్వ, పంచాయతీ కార్యదర్శి నారాయణ, హెచ్.ఎమ్ ప్రశాంత్, అంగన్వాడీ టీచర్ యశోద, స్థానిక తల్లులు, కిశోర బాలికలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## మండల మైనార్టీ కమిటీ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ అమీన్

**ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ**

మల్లాపూర్: సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి: మండల కేంద్రంలో గురువారం మండల మైనార్టీ నూతన కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని మైనార్టీ సభ్యులు, పెద్దలు హాజరై, సభ్యులందరి ఏకాభిప్రాయంతో రాబోయే రెండేళ్ల కాలపరిమితికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అమీన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ ఫ్లిప్ కార్ట్, గౌరవాధ్యక్షుడు ఎం.డి. రఫీ, జనరల్ సెక్రటరీ మహమ్మద్ సల్మాన్, క్యాషియర్ మహమ్మద్ అంకుష్, కార్యదర్శి షేక్ ఇమామ్, గౌరవ సలహాదారులు మహమ్మద్ రఫీ, మహమ్మద్ మహబూబ్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఖాజా, మహమ్మద్ అల్లా బకాష్, మహమ్మద్ బాసు భాయ్, మహమ్మద్ సదుల్లా, మహమ్మద్ సదుల్లా ఈ నూతన కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని సభ్యులు తెలిపారు. మైనార్టీ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన మైనార్టీ సోదరులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరినీ కలుపుకుపోతూ మైనార్టీల ఐక్యత, సంక్షేమం కోసం కమిటీ సభ్యులతో కలిసి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



# రుణ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు చొరవ చూపాలి

**అర్హులైన రైతులందరికీ రుణాలు అందించాలి: రుణాల రికవరీపై శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలి**

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి): జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల కింద నిర్దేశించిన రుణ లక్ష్యాలను వందశాతం సాధించేలా బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో డీసీసీ,



డీఎల్ఆర్‌సీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, యువతతో పాటు వివిధ వర్గాల లబ్ధిదారులకు ఆర్థిక మద్దతు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఆయా పథకాల కింద పెండింగ్‌లో ఉన్న రుణ ప్రతిపాదనలను త్వరగా పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.

**రూ.20 వేల కోట్లకు పైగా రుణాల మంజూరు:**

2025–26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2025 నుంచి మార్చి 2026 వరకు జిల్లాలో మొత్తం రూ.20,000.67 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందులో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.5,975.41 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.2,768.59 కోట్లు, విద్యా రుణాలకు రూ.17.31 కోట్లు, గృహ రుణాలకు రూ.197.15 కోట్లు, ఇతర రంగాలకు రూ.5,242 కోట్ల రుణాలు మంజూరైనట్లు వివరించారు.

**రైతులకు ప్రత్యేక అవగాహన:**

రైతులు తమ రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాల్లో పెండింగ్‌లో ఉన్న రుణ ప్రతిపాదనలను బ్యాంకులకు అందించి, త్వరితగతిన మంజూరు చేసేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రుణాల రికవరీపై దృష్టి:**

వివిధ పథకాల కింద రుణాలు పొందిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు సకాలంలో రుణాలను తిరిగి చెల్లించేలా అధికారులు అవగాహన కల్పించాలని శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. రుణాల రికవరీని మెరుగుపరిచేందుకు బ్యాంకర్లు, శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే



విషయంలో అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి పథకం కింద మొదటి, రెండో, మూడో విడత రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

**రూ.14,846 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక:**

2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ.14,846 కోట్లతో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందులో వ్యవసాయ అవసరాలకు రూ.5,755 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.3,583 కోట్లు, విద్యా రుణాలకు రూ.53.25 కోట్లు, గృహ రుణాలకు రూ.328.50 కోట్లు, ఎగుమతి రంగాలకు రూ.12.80 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలకు రూ.21.61 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి రూ.54.97 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.148.41 కోట్లు, ఇతర రంగాలకు రూ.4,889 కోట్ల రుణాలు అందించేలా ప్రణాళిక రూపొందించారు.ఈ సమావేశంలో ఎల్‌డీఎం ఉమాశంకర్ నందన, ఆర్బీఐ అధికారి యశ్వంత్‌సాయి, నాబార్డ్ డీడీఎం జయప్రకాశ్, ఎస్‌బీఐ ఏజీఎం కె. పద్మజ, యూబీఐ చీఫ్ మేనేజర్, మెప్మా పీడీ స్వరూప రాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, ఎస్‌బీఐ ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్, ఉద్యానవన శాఖ అధికారి, డీటీడీఓ, టీజీబీ, కేడీసీసీబీ డీజీఎం, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, కోఆర్డినేటర్లు, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్లు, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సాల్మాన్ రాజు, అదనపు డీఆర్‌డీఓ రాకేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విమలక్క ప్రజా కళా జాతరను విజయవంతం చేయండి

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 24( ప్రజాజ్యోతి ) 52 ఏళ్ల అరుణోదయంలో.. 50 ఏళ్ల విమలక్క ప్రస్థానం" పేరుతో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రజా కళా జాతరను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ నగరంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా కళా జాతర కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 52 ఏళ్ల అరుణోదయ సాంస్కృతిక ప్రస్థానంలో ఐదు దశాబ్దాలుగా విమలక్క కొనసాగిస్తున్న ప్రజా కళా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళ్యాణ మండపం (నాగన్న ప్రాంగణం)లో మూడు రోజులపాటు కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.ప్రజా కళా జాతరలో భాగంగా 50 గంటల పాటు వివిధ కళారూపాలు, పాటలు, ఆటలు, మాటల కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. విమలక్క ఐదు దశాబ్దాలుగా వివిధ ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకురావడానికి కృషి చేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ధూంధాం కార్యక్రమాల ద్వారా పాట, మాటలతో ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లిన సాంస్కృతిక కళాకారుల పాత్రను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలు, సామాజిక చైతన్యం, ఉద్యమాల నేపథ్యాన్ని కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ జాతర ఉద్దేశమని తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రజా కళలు, సాంస్కృతిక ఉద్యమాలతో సుదీర్ఘ అనుబంధం ఉందని, జిల్లాకు చెందిన కళాకారులు, కవులు, గాయకులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు.కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా ఉద్యమ నాయకురాలు ఓల్లాల వాణి, కళాకారులు పొద్దుపొడుపు శంకర్, దుర్గం మురళిగౌడ్, పల్లె రాజేశం, వెంకటేష్ వెంకీ, గౌడ సంఘం అధ్యక్షుడు కలర్ సత్తన్న, పల్లె నారాయణగౌడ్,



కుల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ ఆనంద్, కోటేశ్వర్, లింగంపల్లి సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గాలిపల్లి శ్రీనివాస్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసల సంపత్‌కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సర్దార్ రణధీర్‌సింగ్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కెమంసారం సమ్మయ్య, బీసీ సంక్షేమ సంఘం మైనార్టీ విభాగం కార్యదర్శి మహమ్మద్ అంజద్, జేఏసీ నాయకులు పెద్దపల్లి మధుసూదన్, తోట రాకేష్, కొల్లిపాక శ్రీనివాస్, ఉద్యమకారుల జేఏసీ మహిళా అధ్యక్షురాలు సుహాసిని బిందు, కార్యదర్శి గడ్డం లత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**రూ. 25,116 పలికిన లడ్డూ**

మల్లాపూర్: సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి: స్థానిక వాసవి మాత ఆలయంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన గణనాథుని లడ్డూ ప్రసాదం వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేలంలో మొగిలిపేట గ్రామానికి చెందిన ర్యాగల్ల వెంకటేశ్వర్ గౌతమి దంపతులు రూ. 25,116 పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం వైశ్య సంఘం సభ్యులు సాంప్రదాయ పద్ధతిలో కోలాటం ఆడుతూ నిమజ్జన శోభాయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో సంఘ నాయకులు, సభ్యులు తమ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



## టీకే రమేష్ మృతదేహానికి ప్రముఖుల నివాళి

సుల్తానాబాద్, సెప్టెంబరు 24 (ప్రజా జ్యోతి): సుల్తానాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు, సిటీ కేబుల్ రిపోర్టర్ టీకే రమేష్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. గురువారం ఆయన మృతదేహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి





అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. రమేష్ సుమారు 20 ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన మృతి జర్నలిస్టు లోకానికి, సుల్తానాబాద్ ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు., ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ రమేష్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు, అధికారులు మిత్రులు, అభిమానులు పాల్గొని రమేష్‌కు నివాళులర్పించారు.

## బాధిత కుటుంబానికి అండగా ప్రభుత్వం

**అక్షిత రాణి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు : ప్రభుత్వ విప్ విజయరమణారావు**

**బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం హామీ**

సుల్తానాబాద్, సెప్టెంబరు 24 (ప్రజా జ్యోతి): రేగడి మద్దికుంటలో ఇంజనీరింగ్ విద్యార్థిని అక్షిత రాణి మృతికి కారణమైన నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గురువారం రేగడి మద్దికుంటకు చేరుకున్న మంత్రి.. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాగూర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి అమృతరాణి తల్లిదండ్రులు ఇసాక్, రజితలను పరామర్శించి ఓదార్చారు.



ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ చదువుతున్న అక్షిత రాణి సింగరేణిలో ఎంట్రన్స్‌షిప్ చేస్తున్న సమయంలో ఈ నెల 13న ఇద్దరు వ్యక్తులు పురుగుల మందు తాగించి హత్య చేసిన ఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు. ఘటనపై పోలీసులు వేగంగా స్పందించి 24 గంటల్లో నిందితులను అరెస్టు చేశారని తెలిపారు. కేసులో సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి, పటిష్ఠమైన ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సీపీ అంబర్ కిషోర్ ఝాను ఆదేశించారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.4.12 లక్షల పరిహారం అందిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం నుంచి మరో రూ.4.12 లక్షలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేదలు, దళితులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగం**

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ అక్షిత రాణి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చును తానే భరిస్తానని తెలిపారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**మహిళలపై దాడులను ఉపేక్షించం**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ సింగరేణిలో దళితులపై జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**పలువురు నాయకులు, అధికారులు హాజరు**

కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ వినుపాల ప్రకాష్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్, బాధిత కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ పొన్నమనేని రంజిత్‌రావు ఆధ్వర్యంలో ఎస్సై చంద్రకుమార్ బందోబస్తు నిర్వహించారు.

## సింగిల్ విండో చైర్మన్‌ను సన్మానించిన వైశ్య సోదరులు

కోనరావుపేట,సెప్టెంబర్.24 (ప్రజాజ్యోతి): నూతనంగా ఎన్నికైన కొనరావుపేట సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ గుప్తా, ను కోనరావుపేట మండలానికి చెందిన వైశ్య సోదరులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం, సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన పాలకవర్గం రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలని వైశ్య ప్రముఖులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు, మర్యల కిషన్ గుప్తా, కొండ వైకుంఠం గుప్తా,కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి పోకల అశోక్ గుప్తా, సభ్యులు పాల్గొన్నారు.



# సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెంచండి

• లారీలకు లోడింగ్ ఇవ్వండి మట్టా
• లారీ యజమానులకు ఇబ్బంది పెట్టవద్దు



సత్తుపల్లి సెప్టెంబర్24 (ప్రజా జ్యోతి) సింగరేణి ఏరియాలో బొగ్గు ఉత్పత్తిని పెంచడంతో పాటు, లారీ యజమానులకు మరింత లోడింగ్ అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్‌ను వెంకటా చారి ను, లారీ యూనియన్ నాయకులతో కలిసి కలిశారు.ఈ సందర్భంగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్‌తో బొగ్గు ఉత్పత్తి, లోడింగ్ తదితర అంశాలపై చర్చించారు.బొగ్గు ఉత్పత్తిని పెంచి, లారీలకు మరింత లోడింగ్ ఇవ్వడం ద్వారా లారీ యజమానులకు ఉపాధి అవకాశాలు పెరిగేలా చూడాలని మట్టా దయానంద్ గారు కోరారు.అలాగే లారీ యజమానులు, డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జనరల్ మేనేజర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అవసరమైతే తప్ప బయటకి వెళ్ళకండి

• వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
• బోనకల్ ఎస్సై మాచినేని రవి




బోనకల్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి): బోనకల్ మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున, రాబోయే (2) రోజులు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకండని బోనకల్ ఎస్సై మాచినేని రవి తెలిపారు. చెరువులు, కాలువలు, ఇతర నీటి ప్రాంతాల వద్దకు, ఆడుకోవడానికి, చేపలు పట్టడానికి వెళ్లవద్దని, పిల్లలను ఆ ప్రాంతాల్లో ఆడుకోవడానికి అనుమతించవద్దని అన్నారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కారణంగా రోడ్లపై చెట్లు పడటం, రహదారి అడ్డంకులు ఏర్పడటం లేదా నీటి ప్రవాహం వల్ల రాకపోకలకు అంతరాయం కలిగితే వెంటనే బోనకల్ పోలీస్ కు సమాచారం ఇవ్వాలన్నారు. చిన్న చిన్న ఆనందాల కోసం అజాగ్రత్తగా ఉండి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం అని ఎస్సై మాచినేని రవి అన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి అండగా దండు సారయ్య

• రూ.10 వేల ఆర్థిక సహాయం
• ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటా
• 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య



ఇల్లందు, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచే 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. గత కొన్ని రోజుల నుండి క్యాన్సర్ బాధితురాలు శ్రీవల్లి కి గురువారం 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. సందర్భంగా వార్డు కౌన్సిలర్ దండుసారే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో జీవన సాగిస్తున్న శ్రీవల్లి కుటుంబానికి క్యాన్సర్ చికిత్స మరింత భారంగా మారడంతో తన వంతుగా రూ. 10 వేల ఆర్థిక సహాయం చేసినట్లు పేర్కొన్నారు. అవసరంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శ్రీవల్లి క్యాన్సర్ చికిత్సకు మరింత ఆర్థిక సాయం అవసరమని, దాతలు, సేవా సంస్థలు మానవత దృక్పథంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. దాతలు 9391522612 నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సాయం చేయాలని కోరారు.

# పలువురికి అన్నదానం అందించడమే కర్మెలు షారోను చర్చ్ లక్ష్యం





సత్తుపల్లి సెప్టెంబర్24 (ప్రజా జ్యోతి) ద్వారకాపురి కాలనీ రోడ్ నెంబర్ -8,కర్మెలు షారోను సొగసు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం షుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అన్నదానం సందర్భంగా ట్రస్ట్ ప్రసిడెంట్ బేతంపూడి. వరప్రసాద్ మాట్లాడుతు ఆకలితో ఉన్నవారికి పెట్టిన ఒక్క ముద్ద అన్నం, మనసారా చేసిన ప్రార్థన వంటిది.అన్నం పెట్టే చేయి ఎప్పుడూ ఆశీర్వాదాలకు పాత్రమవుతుంది. ఆకలి తీర్చడం కంటే గొప్ప మానవ సేవ మరొకటి లేదు.అన్నం పంచిన చోట ఆనందం ఉంటుంది, ఆకలి తీర్చిన చోట దేవుని ప్రేమ కనిపిస్తుంది. అన్నదానం చేసే చేతులు దేవుని ప్రేమను పంచే చేతులు.ఒకరి ఆకలి తీర్చిన రోజు, ఒక మంచి కార్యం చేసిన రోజు.మానవ సేవయే మాధవ సేవ,అన్నదానం అందులో ఒక పవిత్రమైన సేవ. అని తెలియజేశారు ఇలాంటి సేవలు , కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో , బేతంపూడి దేవమణి,బేతంపూడి,చార్లెస్ బెన్ని,చెక్కా జబ్బి కేథరిన్, బేతంపూడి దేవదాసు బెన్ని, ఎస్తేరు దేవ ప్రియ, సంఘ పెద్దలు బూరుగు స్టీఫెన్ దాస్,కె. పౌల్ రాజ్, వై. నీరీక్షణరావు,బూరుగు. వెస్లీ,కొడాలి. కృపానందం, సి. హెచ్. మహిమరాజు, యం. జగదీష్,ట్రస్ట్ కు ఆర్థిక సహాయం చేసిన వారు పి. రోజాదయాకర్, కె, మేరిరత్నం, బి. రత్నకుమారి, శ్రీమతి. వి. పద్మ. టి. విజయరాణి, కె. విజయకుమారి. గుర్రాల. వెంకట్. టి. మహిమజ్యోతి. యం. యేసమ్మ, శ్రీమతి, జి. మరియమ్మ, నీరీక్షణరాణి,జి. దానమ్మ.ఐ. బేబి. బి. ఆరోగ్యమ్మ. యం. వజ్రమ్మ, ట్రస్ట్ వర్కింగ్ కమిటీ సభ్యులు వై. అజయ్,జి. ఆలోచనరావు, బి. శ్రీకర్, యం. బాలస్వామి, జి. వెస్లీ,యం. జీవన్, జి. దావీదు, ,జి. దాసు, కె. విక్టర్. విజయ్ కుమార్, జి.శ్రీ. యోసేపు కె. భాగ్యరాజు, టి. విక్టర్ పాల్, పి. శాంతిరాజు, యన్. సంజీవరావు, డి. సంతోషరావు, ఐ. చిన్నక్రిష్ణ పాల్గొన్నారు.

# 61 మంది ఈపీ ఆపరేటర్లకు ప్లేడే మస్టర్ వెంటనే అమలు చేయాలి

• కార్పొరేట్ జీఎం పర్సనల్ వినతిపత్రం అందజేసిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



సత్తుపల్లి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి) మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్,ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్ సూచన మేరకు, సత్తుపల్లి ఏరియాలోని జే.వీ.ఆర్ ఓ.సీలో పనిచేస్తున్న 61 మంది ఈపీ ఆపరేటర్లకు 2026 ఫిబ్రవరి 1న ప్రత్యేక అనుమతితో నిర్వహించిన, ప్లేడేకు సంబంధించిన మస్టర్‌ను వెంటనే అమలు చేయాలని కోరుతూ కార్పొరేట్ జీఎం పర్సనల్ (ఐఆర్ & పీఎం) జి. వెంకట కిరణ్ కుమార్‌కు సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ఈ సంవత్సరం యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని, సంబంధిత వారంలో నాలుగు మస్టర్లు ఉండాల్సి ఉండగా, మూడు మస్టర్లు మాత్రమే ఉన్న కార్మికులకు ప్రత్యేక అనుమతితో ప్లేడే నిర్వహించడం జరిగింది. ఈ మేరకు జేవీఆర్ ఓసీలో పనిచేస్తున్న 61 మంది ఈపీ ఆపరేటర్లకు 2026 ఫిబ్రవరి 1న నిర్వహించిన ప్లేడే మస్టర్ ఇప్పటివరకు అమలు కాలేదు. ఈ విషయానికి సంబంధించి జేవీఆర్ ఓసీ యాజమాన్యం ద్వారా సంబంధిత నోట్‌ను కూడా పంపించడం జరిగింది అని, అయినప్పటికీ ఇప్పటివరకు ప్లేడే మస్టర్ యాడ్ చేయకపోవడంతో, 61 మంది ఈపీ ఆపరేటర్లకు న్యాయం చేయాలని కోరుతూ కోటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక అనుమతితో నిర్వహించిన 2026 ఫిబ్రవరి 1 ప్లేడేకు సంబంధించిన మస్టర్‌ను 61 మంది ఈపీ ఆపరేటర్లకు వెంటనే యాడ్ చేసి, వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై జి. వెంకట కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ప్లేడే మస్టర్‌ను వెంటనే యాడ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, కిష్టారం ఓసీ ఫిట్ సెక్రటరీ షణ్ముఖ చారి, ఇక్బాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ తుఫానుకు ఆళ్లపాడులో ఇళ్లలోకి చేరిన నీరు

• గ్రామాన్ని సందర్శించిన తహసీల్దార్ చల్లారి సుధాకర్, గిర్దావర్ సామినేని నరసింహారావు
• ఇళ్లలోకి నీరు చేరకుండా రోడ్డుకు పైపులు వేయాలి • ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించిన తహసీల్దార్ సుధాకర్

బోనకల్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి): భారీ వర్షం కారణంగా మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ని ఇళ్లలోకి నీళ్లు చేరాయి. దీనితో గ్రామ సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు స్థానిక తహసిల్దార్ కు సమాచారం అందించారు. వెంటనే మండల తహసీల్దార్ చల్లారి సుధాకర్, ఆర్ ఐ సామినేని నరసింహారావు గురువారం మధ్యాహ్నం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులు గ్రామస్తులు ఇళ్లలోకి నీరు వచ్చిన పరిస్థితిని తాహసిల్దారు కు వివరించారు. వెంటనే స్పందించిన తహసిల్దార్ ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి వరద నీరు ఇళ్లలోకి వెళ్లకుండా రోడ్డుకు పైపులు వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రస్తుత తుఫాను ప్రభావంతో ఇంకా ఏమైనా గ్రామానికి ఇబ్బంది ఉంటే అని సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పారా వెంకట మోహన్ రావు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామస్తులు వరద నీరు తో ప్రమాదం జరగకుండా రోడ్డుకు గాడి కొట్టారు. దీంతో కొంత ప్రమాదం తప్పింది.



ఆర్ అండ్ బి అధికారులు శుక్రవారం వచ్చి పైపులు వేస్తామని హామీ ఇచ్చినట్లు తాహసిల్దార్ గ్రామస్తులకు తెలిపారు.

# ఉంజుపల్లిలో ఆరోగ్య శిబిరం






చర్ల, సెప్టెంబర్ 24 :(ప్రజా జ్యోతి): చర్ల మండలం ఉంజుపల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చర్ల (కొయ్యూరు) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 34 మంది గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విరేచనాలు, వాంతులు, జలుబు, దగ్గు, జ్వరం, చర్మ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటిని కాచి, వడపోసి తాగాలని, వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని అన్నారు . పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని, బయట ఆహారానికి దూరంగా ఉండాలని జ్వరం, దగ్గు, జలుబు లేదా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.అనంతరం పూసుగొప్ప గ్రామాన్ని సందర్శించిన డాక్టర్ హారిక మొబైల్ క్లినిక్‌ను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది అత్యవసర పరిస్థితులు మినహా సెలవులు తీసుకోకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. గర్భిణుల ప్రసవ తేదీలను (ఈడీడీ) ఎప్పటికప్పుడు అనుసరిస్తూ, ప్రసవ సమయం దగ్గరపడిన వారిని ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ గోపి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచలో 360 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లక్కీడ్రా

• అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు • జిల్లా కలెక్టర్ అంకిత్ • పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 24 ,(ప్రజా జ్యోతి) ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడం జరిగిందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 27 డివిజన్లకు చెందిన అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు పెద్దమ్మతల్లి ఆలయ ఫంక్షన్‌హాల్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లక్కీ డ్రా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, మేయర్ మూడ్ గణేష్ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 360 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతించగా పది బ్లాకుల్లో ఒక్కో బ్లాక్‌లో 36 ఇళ్ల చొప్పున మొత్తం 360 ఇళ్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 27 డివిజన్ల నుంచి వీటి కోసం 4,611 దరఖాస్తులు అందగా, క్షేత్రస్థాయిలో విచారణ, అర్హతల పరిశీలన అనంతరం 1,254 మందిని అర్హులుగా గుర్తించారు. అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్య కంటే అర్హుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో లక్కీ డ్రా విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్ల కేటాయింపులో సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లు అమలు చేశారు. ఎస్సీ వర్గానికి 17 శాతం మేరకు 61 ఇళ్లు, ఎస్టీ వర్గానికి 6 శాతం మేరకు 22 ఇళ్లు, మైనారిటీలకు 12 శాతం మేరకు 43 ఇళ్లు, మిగిలిన బీసీ, ఓసీ వర్గాలకు 65 శాతం మేరకు 234 ఇళ్లను కేటాయించారు. ఎస్సీ కేటగిరీలో 3 మంది దివ్యాంగులకు, ఎస్టీ కేటగిరీలో ఒక దివ్యాంగుడికి, మైనారిటీ కేటగిరీలో 2 మంది దివ్యాంగులకు, బీసీ, ఓసీ కేటగిరీల్లో 12 మంది దివ్యాంగులకు ఇళ్లను కేటాయించేలా నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టారు. మొత్తంగా 18 ఇళ్లు దివ్యాంగులకు, 342 ఇళ్లు ఇతర అర్హులకు కేటాయించే విధంగా ప్రక్రియ రూపొందించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గతంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియ కొన్ని కారణాల వల్ల ఆలస్యమైందని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న ఇళ్ల కంటే అర్హులైన దరఖాస్తుదారులు అధికంగా ఉన్నందున లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అర్హుల జాబితా ప్రక్రియ చేపట్టాలని అధికారులను కోరారు. ఇండ్లు రానివారు దరఖాస్తు చేసుకుంటే తిరిగి మళ్లీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి జిల్లా మంత్రులతో చర్చించి అర్హులైన వారికి ఇండ్లు కేటాయించేందుకు తాను కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం కేటాయింపులు చేపడుతున్నట్లు తెలిపారు. లక్కీ డ్రా పూర్తయిన అనంతరం ఎంపికైన లబ్ధిదారుల ధ్రువపత్రాలను అధికారులు పరిశీలిస్తారని, అవసరమైన ధ్రువపత్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత ఇళ్ల కేటాయింపు ఉత్తర్వులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ పాల్వంచ కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ అంకిత్‌ల సమన్వయంతో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా చూడాలన్నదే లక్ష్యమని అన్నారు. ప్రస్తుత లక్కీ డ్రాలో ఇల్లు లభించని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్లలో నిబంధనల ప్రకారం అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు







లలిత కుమారి, కొత్తగూడెం ఆర్డీవో మధు, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కార్పొరేటర్లు, తహసీల్దార్ దారాప్రసాద్, గృహ నిర్మాణ శాఖ పీడీ సవేరాం, ఇంచార్జ్ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హులు, ప్రజలు సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 45 వేలకు లడ్డును కైవసం చేసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్



ఇల్లందు, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు ఆమ్ బజార్ నెహ్రూ చౌక్ లో హమాలీలు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డును గురువారం ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం రాజు వేలంపాటలో రూ. 45 వేలకు కైవసం చేసుకున్నారు. 11 రోజులపాటు నిత్యం పూజలు అందుకున్న గణనాథుని లడ్డును వేలంపాటలో కైవసం చేసుకోవడం ఎంతో సంతోషకరమని మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం రాజు తెలిపారు. వినాయకుని ఆశీస్సులు ఇల్లందు పట్టణ ప్రజలపై ఉండి సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు.

# అజ్మీర రాంబాబు మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు





ఇల్లందు, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) మండలంలోని రొంపేడు గ్రామ పంచాయతీ చర్చి రొంపేడు గ్రామానికి చెందిన అజ్మీర రాంబాబు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అజ్మీర రాంబాబు కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని, ఎలాంటి సమయంలోనైనా సహాయం చేసేందుకు ముందుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు మండల రాము, భోళ్ల సూర్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాకటి భార్గవ్, నాయకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపురం బ్రిడ్జిపై భారీ గోతులు పట్టించుకోని ప్రభుత్వం: రేగా కాంతారావు

పినపాక,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) పినపాక మండలం మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఐలాపురం బ్రిడ్జి వద్ద పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం పినపాక మండల అధ్యక్షుడు నతీష్ రెడ్డితో కలిసి బ్రిడ్జి ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. బ్రిడ్జిపై రహదారి దెబ్బతినడంతో ఇసుక సువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారిన పరిస్థితిని పరిశీలించారు. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రేగా కాంతారావు విమర్శించారు. వెంటనే బ్రిడ్జిపై ఏర్పడిన గోతులను పూడ్చి, ఇసుక సువ్వలు బయటకు రాకుండా మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ గోడ లేక గేదె మృతి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):
ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో విద్యుత్ షాక్‌కు గురై గేదె మృతి చెందిన ఘటన సూర్యాపేట పట్టణంలోని 17వ వార్డు చింతలచెరువులో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతలచెరువుకు చెందిన భైరబోయిన లక్ష్మీనర్సుకు చెందిన గేదె మేతకు వెళ్లిన సమయంలో ఖమ్మం రోడ్డు బ్రిడ్జి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ గోడ లేకపోవడంతో ప్రజలు,పశువులకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలోనూ ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ గోడ నిర్మించడంతో పాటు భవిష్యత్‌లో ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.గేదెను కోల్పోయిన భైరబోయిన లక్ష్మీనర్సు కుటుంబానికి ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.





## దానంకు సుప్రీంలో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. అప్పటికి ఆయన ఎమ్మెల్యే పదవిలోనే ఉన్నారు. ఈ అంశాన్ని ఆధారంగా చేసుకుని తెలంగాణ హైకోర్టు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద అనర్హత వేటు వేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచి అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. తన పిటిషన్‌లో దానం నాగేందర్ కీలకమైన రాజ్యాంగపరమైన వాదనను ముందుకు తెచ్చారు. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి మరో పార్టీ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంపై రాజ్యాంగంలో నేరుగా నిషేధం లేదని ఆయన పేర్కొన్నారు. గతంలో బిహార్‌కు చెందిన మహాచంద్రప్రసాద్ వ్యవహారంలో వేరే పార్టీ నుంచి పోటీ చేసినందుకు అనర్హత ప్రకటించారనే అంశాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేయడం సరికాదని ఆయన వాదించారు. విచారణ సందర్భంగా పదో షెడ్యూల్‌లోని నిబంధనలపై కూడా చర్చ జరిగింది. వ్యక్తిగతంగా మరో పార్టీలో చేరడం, అదే సమయంలో పదవిని కొనసాగిస్తూ పార్టీ ఫిరాయింపు చేయడం మధ్య తేడాను ధర్మాసనం ప్రస్తావించింది. దానం నాగేందర్ తరఫు న్యాయవాది కొన్ని నిబంధనల ఆధారంగా తన చర్యకు చట్టపరమైన వెసులుబాటు ఉందని వాదించినప్పటికీ, ఆ వాదనను ధర్మాసనం అంగీకరించలేదు. దీంతో హైకోర్టు తీర్పును మార్చేందుకు కారణం లేదని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది.సుప్రీంకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందిస్తూ, అత్యున్నత న్యాయస్థానం తీర్పును పూర్తిగా స్వాగతిస్తున్నానని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియపై గౌరవంతోనే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం తనకు కొంత చట్టపరమైన ఊరట లభిస్తుందని భావించానని, అందుకే చట్టబద్ధంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశానని వివరించారు. ఇకపై తన భవిష్యత్తును ప్రజాక్షేత్రంలోనే నిర్ణయించుకుంటానని దానం నాగేందర్ స్పష్టం చేశారు.

ఈ పరిణామంతో ఖైరతాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో తదుపరి దశపై ఆసక్తి నెలకొంది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయం తర్వాత హైకోర్టు తీర్పు అమలులో కొనసాగనుంది. దానం నాగేందర్ భవిష్యత్తు రాజకీయ అడుగులు ఎలా ఉంటాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే ఆయన మాత్రం కోర్టు తీర్పును గౌరవిస్తూ, ఇక ప్రజల్లోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తానని వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఎమ్మెల్యే పదవికి అనర్హత, పార్టీ మార్పు, ఎన్నికల్లో మరో పార్టీ అభ్యర్థిగా పోటీ వంటి అంశాలపై ఈ కేసు మరోసారి పదో షెడ్యూల్ నిబంధనలపై చర్చకు దారితీసింది. తాజా తీర్పుతో ఈ వివాదంపై సుప్రీంకోర్టు స్థాయిలో న్యాయపరమైన ప్రక్రియ ముగిసినట్లైంది. ఇక తదుపరి పరిణామాలపై అందరి దృష్టి సహజంగానే నిలిచింది. దీనిపై దానం నాగేందర్ స్పందించారు. కోర్టు తీర్పు శిరసావహిస్తానని.. ఉపఎన్నికల్లో మళ్లీ పోటీచేస్తానని తెలిపారు.

## కేసీఆర్, కేటీఆర్, హరీష్ ల్యాండ్ డీల్స్‌పై కమిటీ

మొదటిపేజీ తరువాయి..

కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. అలాగే జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సభ్యుడిగా, ఏ జిల్లాకు చెందిన భూములపై విచారణ జరుగుతుందో ఆ జిల్లా కలెక్టర్లు సభ్యులుగా ఉంటారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. తెలంగాణ శాసనసభలో రిజిస్ట్రేషన్ల చట్టం సెక్షన్ 22–ఎ దుర్వినియోగం, నిషేధిత భూముల పరిధిపై జరిగిన తీవ్ర చర్చ ఈ కమిటీ ఏర్పాటుకు ప్రధాన కారణమైంది. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ మిగులు భూములు, అసైన్డ్ భూములు, జాగీర్, భూదాన్, ఇనామ్ , అటవీ భూములతో పాటు చెరువులు, కుంటల పరివాహక ప్రాంతాల భూములను సెక్షన్ 22–ఎ జాబితా నుంచి నిబంధనలకు విరుద్ధంగా తొలగించి, మార్పిడి చేసి ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. సభలో ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున చర్చ జరగడంతో, పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవడానికి కమిటీ ద్వారా పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విచారణ కమిటీకి ప్రభుత్వం విస్తృతమైన అధికారాలను కల్పించింది. సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని నిర్దేశిత గ్రామాల్లో చట్టాలు, జీఓలు, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనలను ఈ కమిటీ సవివరంగా పరిశీలిస్తుంది. ఏవైనా అక్రమాలు జరిగినట్లు తేలితే అందుకు బాధ్యులైన అధికారుల నుండి రాజకీయ నాయకుల వరకు జవాబుదారీతనం ఖరారు చేసి, తగిన చట్టపరమైన చర్యలను కమిటీ సిఫార్సు చేస్తుంది. అంతేకాకుండా, దీనికి సంబంధించిన అన్ని రకాల భూ రికార్డులను సమర్పించాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లు, సిసిఎల్ఎ , రిజిస్ట్రేషన్ శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర రాజకీయాల్లో ఈ ల్యాండ్ ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు సంచలనం సృష్టిస్తోంది. గత ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్న అగ్రనేతలు, వారి బంధువులతో ముడిపడి ఉన్న భూముల భూభాగాలను లక్ష్యంగా చేసుకుని విచారణ సాగుతుండటంతో, అధికార కాంగ్రెస్ – ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వేడి రాజేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. విచారణ నివేదికల ఆధారంగా ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలు కీలకంగా మారనున్నాయి.

# మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట

**రిమ్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రత్యేక వార్డులు**

**అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా**

**రిమ్స్‌ను సందర్శించి వైద్య సేవలు, భద్రతా ప్రమాణాలను సమీక్షించిన కలెక్టర్ రాజర్షి షా**

**బాదితులను పరామర్శించిన చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజాజ్యోతి):
రిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల నవజాత శిశువుల వార్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఆసుపత్రిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేస్తున్నామని తెలిపారు. మాతా శిశు మరణాలను తగ్గించడంతో పాటు, నవజాత శిశువులకు అత్యుత్తమ వైద్య సేవలు స్థానికంగానే అందేలా రిమ్స్‌లో ప్రత్యేక ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.గురువారం చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులతో కలిసి రిమ్స్‌ను సందర్శించిన కలెక్టర్, క్రిటికల్ కేర్ వార్డు, పీడియాట్రిక్స్ విభాగం, మొదటి అంతస్తులోని ఐసీయూ వార్డుతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. ఎయిమ్స్ వైద్యులతో కలిసి చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, సిబ్బంది పనితీరు, అత్యవసర వైద్య సదుపాయాలను సమీక్షించారు.రిమ్స్ పీడియాట్రిక్స్ విభాగంలో నవజాత శిశువుల కోసం ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. తల్లులు, చిన్నారుల సౌకర్యార్థం మదర్ బెడ్స్‌తో పాటు ప్రత్యేక బెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆక్సిజన్ లైనింగ్, బేబీ వార్మర్లు, సిపిఏపి సపోర్ట్, వెంటిలేటర్లు, ట్రాన్స్ పోర్ట్ ఇన్‌క్యుబేటర్ వంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మొత్తం 34 బెడ్లను ఏర్పాటు చేయగా, 23 బెడ్లకు డైరెక్ట్ ఆక్సిజన్ సదుపాయం, 11 బెడ్లకు సిపిఏపి సపోర్ట్ అందుబాటులో ఉందన్నారు. మాతా శిశు వైద్య నిపుణులు, పీడియాట్రిషియన్లు, ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు నిరంతరం అందుబాటులో ఉంటూ చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తారని తెలిపారు.రిమ్స్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్రంగా పరిశీలించేందుకు ప్రత్యేక మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించి, లోపాలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కొంతమంది చిన్నారులు కోలుకుని ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని, మరికొందరు వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆరోగ్యంగా, నిలకడగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసరంగా మెరుగైన వైద్యం అవసరమైన చిన్నారులను సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. బుధవారం రాత్రి 15 మంది చిన్నారుల్లో ఏడుగురిని హైదరాబాద్‌కు సురక్షితంగా తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షిస్తున్నామని వివరించారు. మాతా శిశు సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రిమ్స్‌లో వైద్య సేవల నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.





**బాధిత కుటుంబాలను పరామర్శించిన చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు:**
రిమ్స్ అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు మరిపెల్లి చందన, ప్రేమలత అగర్వాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వారు రిమ్స్‌ను సందర్శించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేతను వారు ప్రస్తావించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని మహిళా కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు మహిళా కమిషన్ తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీడబ్ల్యూఓ మిల్కా, బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించింది

**బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం**

**బాధిత చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి సహకారం**

**ఘటనపై రాజకీయాలు చేయడం సరికాదు**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి):
ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గురువారం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదం అనంతరం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి, వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని సీఎం సూచించారని చెప్పారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి కూడా రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు.ఇలాంటి విషాదకర ఘటన జరిగిన సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సింది పోయి ప్రతిపక్షాలు అనవసరంగా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. బిఆర్ఎస్, టిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చిన విధంగా తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రి పై, రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల సమయంలో మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, రాజకీయ స్వలాభం కోసం బాధితుల ఆవేదనను రాజకీయ అంశంగా మార్చడం సరికాదని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత నిస్తూ పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగే అర్హత ఉన్న కుటుంబ సభ్యులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల కల్పనకు సంబంధించి మంత్రితో మాట్లాడి, సాధ్యమైనంత మేరకు సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు లక్ష్మారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.





## మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డికి రూ.200 కోట్ల అక్రమాస్తులు..


మొదటిపేజీ తరువాయి..


లావాదేవీలు, ఇతర ఆర్థిక రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. సోదాల్లో లభించిన పత్రాలు, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకుని వాటి ఆధారంగా భీమ్‌రెడ్డి కేసుతో ఉన్న సంబంధాన్ని అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. తాజా తనిఖీల్లో ఒక బినామీ ఇంట్లో భారీగా నగదు లభించినట్లు తెలుస్తోంది. ఈ తనిఖీల్లో విదేశీ కరెన్సీ కూడా గుర్తించినట్లు సమాచారం. భీమ్‌రెడ్డి వ్యవహారంలో ఏసీబీ ఇప్పటికే విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించింది. జూలైలో తెలంగాణ, కర్ణాటకల్లోని మొత్తం 16 ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆయన నివాసంతో పాటు బంధువులు, స్నేహితులు, అనుమానిత బినామీలు, ఇతర సంబంధిత వ్యక్తులకు చెందిన ప్రదేశాల్లోనూ అప్పుడు సోదాలు జరిగాయి. ఆ సోదాల్లో భీమ్‌రెడ్డి నివాసంలో రూ. 3.60 లక్షల నగదు.. అనుమానిత బినామీ ఇంట్లో మరో రూ. 40 లక్షల నగదు గుర్తించినట్లు ఏసీబీ వివరించింది. సుమారు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, దాదాపు రూ. 19.91 లక్షల బ్యాంకు బ్యాలెన్స్‌కు సంబంధించిన వివరాలు కూడా బయటపడ్డాయి. 23 విదేశీ మద్యం బాటిళ్లు కూడా లభించగా.. వాటిపై తదుపరి చర్యల కోసం ఎక్సైజ్ శాఖకు సమాచారం ఇచ్చినట్లు ఏసీబీ తెలిపింది. భీమ్‌రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును ఏసీబీ అధికారులు నమోదు చేశారు. ఆయనకు తెలిసిన ఆదాయ వనరులతో పోలిస్తే భారీగా ఆస్తులు ఉన్నట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఏసీబీ సోదాల్లో వెలుగులోకి వచ్చిన స్థిర, చరాస్తుల మార్కెట్ విలువ రూ. 200 కోట్లకు పైగా ఉండొచ్చని అప్పట్లో అధికారులు పేర్కొన్నారు. అయితే ఆస్తుల పూర్తి విలువ నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతోందని కూడా వెల్లడించారు. విల్లాలు, ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీలు, ఓపెన్ ప్లాట్లతో పాటు తెలంగాణ, కర్ణాటకల్లో వ్యవసాయ భూములకు సంబంధించిన వివరాలు కూడా దర్యాప్తులో బయటపడ్డాయి. జహీరాబాద్, మోమిన్‌పేట్, ముచ్చింతల, దేవనహళ్లి ప్రాంతాల్లో భూముల వివరాలను అధికారులు పరిశీలించినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కర్ణాటకలోని భూముల విలువ, బెంగళూరు పరిసరాల్లోని ఆస్తుల వివరాలపైనా దర్యాప్తు సాగుతోంది. ఇప్పుడు ఏసీబీ దృష్టి ప్రధానంగా బినామీలపై పడటంతో కేసులో మరో కీలక దశ ప్రారంభమైనట్లు కనిపిస్తోంది. భీమ్‌రెడ్డితో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల పేర్లపై ఉన్న ఆస్తులు నిజంగా వారి స్వంతమా లేక మరెవరైనా పెట్టుబడులు పెట్టారా అనే అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. భీమ్‌రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును ఏసీబీ అధికారులు నమోదు చేశారు. ఆయనకు తెలిసిన ఆదాయ వనరులతో పోలిస్తే భారీగా ఆస్తులు ఉన్నట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఏసీబీ సోదాల్లో వెలుగులోకి వచ్చిన స్థిర, చరాస్తుల మార్కెట్ విలువ రూ. 200 కోట్లకు పైగా ఉండొచ్చని అప్పట్లో అధికారులు పేర్కొన్నారు. అయితే ఆస్తుల పూర్తి విలువ నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతోందని కూడా వెల్లడించారు.విల్లాలు, ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీలు, ఓపెన్ ప్లాట్లతో పాటు తెలంగాణ, కర్ణాటకల్లో వ్యవసాయ భూములకు సంబంధించిన వివరాలు కూడా దర్యాప్తులో బయటపడ్డాయి. జహీరాబాద్, మోమిన్‌పేట్, ముచ్చింతల, దేవనహళ్లి ప్రాంతాల్లో భూముల వివరాలను అధికారులు పరిశీలించినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కర్ణాటకలోని భూముల విలువ, బెంగళూరు పరిసరాల్లోని ఆస్తుల వివరాలపైనా దర్యాప్తు సాగుతోంది. ఇప్పుడు ఏసీబీ దృష్టి ప్రధానంగా బినామీలపై పడటంతో కేసులో మరో కీలక దశ ప్రారంభమైనట్లు కనిపిస్తోంది. భీమ్‌రెడ్డితో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల పేర్లపై ఉన్న ఆస్తులు నిజంగా వారి స్వంతమా లేక మరెవరైనా పెట్టుబడులు పెట్టారా అనే అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

## ఓటర్ల మ్యాపింగ్‌లో పొరపాట్లకు తావులేదు

**ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి: ఎన్నికల అబ్జర్వర్ ఇళంబర్తి**

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి):
ఓటర్ల మ్యాపింగ్, ఎన్యూమరేషన్ నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఓటర్ల జాబితా సవరణ అబ్జర్వర్ ఇళంబర్తి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం వికారాబాద్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారితో కలిసి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఓటర్ల మ్యాపింగ్ పురోగతి, ఓటర్ల సంఖ్య, ఎన్యూమరేషన్ నోటీసుల జారీ, పెండింగ్ అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఓటరుకు సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి సరైన విధంగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. అర్హులైన ఓటర్లకు ఎన్యూమరేషన్ నోటీసులు నిర్ణీత విధానంలో అందజేయడంతో పాటు, వాటికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. సందేహాలు, అభ్యంతరాలు, సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల అభ్యంతరాలపై క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అబ్జర్వర్ అలంపల్లి ప్రాంతంలోని పీఎస్ నంబర్లు 169, 170తో పాటు మోతీనగర్ కాలనీలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో పీఎస్ నంబర్లు 150, 151, 152 పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి ఓటర్ల జాబితాలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2022 ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎస్ఐఆర్‌లో కనిపించడం లేదని, కొందరి వయస్సు, పుట్టిన తేదీ తదితర వివరాల్లో సమస్యలు ఉన్నాయని రాజకీయ పార్టీల ప్రతినిధులు అబ్జర్వర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన పత్రాలను సేకరించి పరిష్కరించాలని ఆయన సూచించారు. బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇళంబర్తి సూచించారు. ఓటర్ల మ్యాపింగ్, ఎన్యూమరేషన్ నోటీసుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, డీఆర్వో స్వర్ణలత, ఆర్డీఓ వాసుచంద్ర, తాండూర్ ఆర్డీఓ అనిత, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారి నెమత్ హాలీ, బీఎల్ఓలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.






## రాహుల్, రేవంత్‌లకు ఇది "సుప్రీం చెంపపెట్టు"

మొదటిపేజీ తరువాయి..

తప్పించుకోవడానికి దానం నాగేందర్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. "ఫిరాయింపుల ద్వారా ప్రజా తీర్పును దొంగిలించి, స్పీకర్ చాటున దాక్కోవచ్చని రాహుల్, రేవంత్ భావించారు. స్పీకర్ కార్యాలయాన్ని అడ్డుపెట్టుకుని ఫిరాయింపులను ప్రోత్సహించే వారి ప్రయత్నాలను ఈ తీర్పు బట్టబయలు చేసింది" అని కేటీఆర్ ఆరోపించారు. త్వరలో ఖైరతాబాద్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో ప్రజలు మూడేళ్ల ద్రోహానికి, హామీల ఉల్లంఘనకు తగిన తీర్పు ఇస్తారని ఆయన వ్యాఖ్యానించారు. "ఒక వికెట్ పడింది.. త్వరలో మరిన్ని పడతాయి" అని హెచ్చరిస్తూ, తన పోస్ట్ చివరలో "మార్క్ మై వర్డ్స్, ఎమ్మెల్యే చోర్ ఏరాహుల్‌గాంధీ" అని ఘాటుగా విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు కూడా స్వాగతించారు. "రాజ్యాంగాన్ని కాపాడతాం" అని చెప్పే కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి ఇది చెంపపెట్టు అని అన్నారు. "పదేపదే 'సంవిధాన్ బచావో' అని నినదించే రాహుల్ గాంధీకి ఇప్పుడు అసలైన పరీక్ష ఎదురైంది. ఆయనకు నిజంగా రాజ్యాంగంపై నమ్మకం ఉంటే, కాంగ్రెస్‌లో చేరిన మిగతా ఎమ్మెల్యేలందరితో వెంటనే రాజీనామా చేయించి, తిరిగి ప్రజా తీర్పు కోరాలి" అని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాజ్యాంగ నైతికత గురించి మాట్లాడి, తెలంగాణలో తమ పార్టీ చర్యలపై మౌనంగా ఉండటం సరికాదని హరీశ్ రావు విమర్శించారు. "సంవిధాన్ బచావో అనేది రాజ్యాంగ నిబద్ధతా లేక కేవలం రాజకీయ నినాదమా?" అని ఆయన ప్రశ్నించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967